
9440662699 www.rajadhanivartalu.com rajadhanivartalu rajadhaniv RNI No. APTEL 2015/ 66622 స్థాపితం : 2015

# రాజధాని వార్తలు

Voice of Voiceless

అమరావతి సంపుటి : 3 సంచిక 11, పేజీలు 4 రూ. 2/- ఆంధ్రప్రదేశ్ 'రాజధాని' తొలి తెలుగు వార పత్రిక డిసెంబర్ సోమవారం 4- ఆదివారం 10, 2017

## కాపులకు రాజకీయ రిజర్వేషన్లు లేవ్ : చంద్రబాబు



**అమరావతి:** కాపులకు రాజకీయంగా రిజర్వేషన్లు ఇవ్వడం లేదని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. శనివారం అసెంబ్లీలో ఆయన మాట్లాడుతూ కేవలం విద్య, ఉద్యోగాల్లో మాత్రమే రిజర్వేషన్లు కల్పిస్తున్నామని సీఎం తేల్చిచెప్పారు. రిజర్వేషన్లు 50 శాతం దాటితే కేంద్రమే నిర్ణయం తీసుకోవాలని, త్వరలో కేంద్రానికి ఈ బిల్లు పంపిస్తామన్నారు. కాపు రిజర్వేషన్ బిల్లును ఏకగ్రీవంగా ఆమోదించాలని, ఈ బిల్లును ఆమోదించే వరకు కేంద్రంపై ఒత్తిడి తెద్దామని ఆయన స్పష్టం చేశారు. బీసీలకు ఎలాంటి నష్టం జరగదని సీఎం ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. తొలిసారిగా కాపుల కోసం కార్పొరేషన్ ఏర్పాటు చేసి వెయ్యి కోట్లు కేటాయించామన్న విషయాన్నిసీఎం గుర్తు చేశారు. అగ్రవర్ణాల్లోని పేదలందరికీ న్యాయం చేస్తామన్నారు. పేదరికంలేని సమాజ స్థాపనే తన లక్ష్యమని చంద్రబాబు చెప్పుకొచ్చారు.

### పటేళ్లకు పట్టిన గతే కాపులకూ పడుతుంది : హరిరామ జోగయ్య



కాపులకు ఐదు శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని కేబినెట్‌లో నిర్ణయించడం అభినందనీయమని మాజీ ఎంపీ చేగొండి హరరామజోగయ్య హర్షం వ్యక్తం చేశారు. అయితే మొత్తం రిజర్వేషన్లు 50శాతం దాటితే 9వ షెడ్యూల్‌లో పొందుపరచకుంటే గుజరాత్‌లో పటేళ్లకు పట్టిన గతే ఇక్కడ కాపులకు పడుతుందని ఆయన హెచ్చరించారు. ఇక్కడ కాపులకు న్యాయం జరగాలంటే న్యాయపరమైన ఇబ్బందులు ఎదురు కాకుండా కేంద్రం బాధ్యత తీసుకోవాలని ఆయన సూచించారు.

### త్వరలో నివేదిక సమర్పిస్తా : జస్టిస్ మంజునాథ



నా నివేదిక సెప్టెంబరులో పూర్తయినప్పటికీ కుమారుడి వివాహం సందర్భంగా బిజీగా ఉండటంతో సమర్పించలేదని, త్వరలో ప్రభుత్వానికి నివేదిక అందచేస్తానని బీసీ కమిషన్ ఛైర్మన్ జస్టిస్ మంజునాథ తెలిపారు. అందరికీ న్యాయం చేసే విధంగానే మా రిపోర్టు ఉంటుందని మొత్తం 68 కులాలకు సంబంధించిన నివేదికను రూపొందించామని ఆయన వెల్లడించారు.

### బీసీలు వ్యతిరేకించాలి : కృష్ణయ్య



ఆంధ్రప్రదేశ్ కాపులకు 5 శాతం రిజర్వేషన్లు కల్పించాలన్న ఏపీ మంత్రివర్గ నిర్ణయాన్ని బీసీలంతా వ్యతిరేకించాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య పిలుపునిచ్చారు. కాపు రిజర్వేషన్లు బిల్లుపై శనివారం అసెంబ్లీలో తీర్మానం సందర్భంగా బీసీ ఎమ్మెల్యేలంతా వ్యతిరేకించాలని సూచించారు. కాపులకు రిజర్వేషన్లు కల్పిస్తే బీసీలు నష్టపోతారన్న ఆయన బీసీలంతా ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున ఉద్యమించాలని కోరారు.



ప్రభుత్వ పాఠశాలల్లో ప్రయోగాత్మకంగా ప్రవేశపెట్టిన బయోమెట్రిక్, ఐరిస్ నమోదు విధానంతో విద్యార్థులు తంటాలు పడుతున్నారు. పాఠశాలల్లో విద్యార్థుల హాజరు, మధ్యాహ్న భోజన అమలు, ఉపాధ్యాయుల హాజరు, పుస్తకాల పంపిణీ తదితర అంశాలను పారదర్శకంగా నిర్వహించేందుకు ఏర్పాటు చేసిన బయోమెట్రిక్ విధానం విద్యార్థులను ఉపాధ్యాయులను ఇక్కట్ల పాల్జేస్తోంది

# బయోమెట్రిక్‌తో బడిపిల్లలకు తంటాలు

- **వేలిముద్ర పడకుంటే మధ్యాహ్న భోజనం, కోడిగుడ్డు కట్**
- **సమస్యలు సరిదిద్దుతామంటున్న విద్యాశాఖ అధికారులు**

**రాజధాని వార్తలు, డెస్క్ :** విద్యార్థులు, ఉపాధ్యాయుల హాజరును నమోదు చేసేందుకు జిల్లా వ్యాప్తంగా అమలు చేసేందుకు 12 వేల సామ్‌సంగ్ ట్యాబ్‌లను ఇటీవల ఆయా పాఠశాలలకు అందజేశారు. వీటికి ఆన్ అండ్ ఆఫ్ బటన్ లేకపోవడంతో ప్రత్యేక డివైస్‌ను ఇచ్చారు. ఇదంతా బాగానే ఉన్నా విద్యార్థులు పాఠశాలకు హాజరైనప్పుడు హాజరును తీసుకునేందుకు అనేక కష్టాలు పడాల్సి వస్తోంది.

ప్రాథమిక పాఠశాలల్లో ఉదయం 9 గంటలకు ఉన్నత పాఠశాలల్లో 10 గంటలకు విద్యార్థులు, ఉపాధ్యాయులు హాజరు కావాల్సివుంది. అసెంబ్లీ అయిన తరువాత విద్యార్థుల హాజరు తీసుకునేందుకు బయోమెట్రిక్ ద్వారా వేలిముద్రలను సేకరించడానికి ఒక్కో విద్యార్థికి కనీసంగా 25 నుంచి 30 సెకన్ల పాటు సమయం పడుతోంది. సామ్‌సంగ్ ట్యాబ్‌కు సిగ్నల్స్ సక్రమంగా లేకుంటే ఒక్కో విద్యార్థికి 1 నుండి 2 నిమిషాల పాటు సమయం కేటాయించాల్సివస్తోంది. వేలి ముద్ర పడకుంటే ఐరిస్ (కనుపాప) ద్వారా హాజరును నమోదు చేస్తున్నారు. ఐరిస్ తీసుకోవడానికి వేలిముద్ర కన్నా ఎక్కువ సమయం వెచ్చించాల్సివస్తోందని ఉపాధ్యాయులు చెబుతున్నారు. ఉపాధ్యాయులు ఉదయం 9,10 గంటలకే పాఠశాలకు వచ్చినా బయోమెట్రిక్ విధానంలో ఒక్కో రోజు పదిన్నర, పదకొండు గంటల వరకూ హాజరు నమోదుకావడంలేదు. దీంతో మొదటి పీరియడ్ పాఠాలు బోధించకుండానే సమయం హరించుకు పోతోందని వాపోతున్నారు. ఉపాధ్యాయులు కూడా పాఠశాలకు హాజరై సంబంధిత పాఠశాల హెచ్‌ఎం ఎదుట బయో మెట్రిక్ వేసిన ఆనంతరం తరగతికి వెళ్లాల్సి వుంది. సాంకేతిక కారణాలతో ఉపాధ్యాయులు బయోమెట్రిక్ నమోదు కాకుంటే సంబంధిత ఉపాధ్యాయుడు బయోమెట్రిక్ నమోదయ్యే వరకు తరగతికి హాజరుకాకుండా హెచ్‌ఎం గదిలోనే వేచి చూడాల్సి వస్తోంది. ఈ విధంగా తరగతులలో పాఠాల బోధనకు ఆటంకం ఏర్పడుతోంది. పాఠశాలకు హాజరైన విద్యార్థు సంఖ్యను బట్టి మధ్యాహ్న భోజనం

- మిగతా 2 లో



తక్షణ తలాక్‌కు

# మూడేళ్ల జైలు

కేంద్రం ముసాయిదా

**న్యూఢిల్లీ :** షరియత్ చట్టానికి వ్యతిరేకంగా ఒకేసారి మూడుసార్లు తలాక్ పలికి విడాకులు కోరే భర్తలకు కేంద్రం ఝలక్ నివ్వనుంది. తక్షణ తలాక్‌ను చట్టవ్యతిరేకంగా పరిగణిస్తూ శీతాకాల సమావేశాల్లో చట్టం చేయడానికి కేంద్రప్రభుత్వం ముసాయిదాను రూపొందించింది. దీంతో నిబంధనలకు వ్యతిరేకంగా మూడు నెలల్లో చెప్పాల్సిన తలాక్‌ను వాట్సప్, మెసేజ్‌ల ద్వారా లేదంటే వ్యక్తిగతంగా ఒకేసమయంలో మూడుసార్లు తలాక్ చెప్పి పెళ్లిబంధాన్ని వదుల్చుకునే వారికి మూడేళ్ల జైలు శిక్ష విధిస్తారు. ముస్లిం మహిళల వివాహ హక్కుల రక్షణకు ఇది దోహదపడుతుందని, దీంతో చట్టవ్యతిరేక విడాకులకు చెక్‌పెట్టవచ్చని కేంద్రం భావిస్తోంది. అర్ధాంతరంగా నిఖా నుంచి భర్తలు తప్పుకోవడంతో ముస్లిం వివాహ మహిళలు వీధిన పడుతున్నారు. దీంతో వీరికోసం చట్టం రూపొందించాలని సుప్రీంకోర్టు కోరడంతో అంతర్గత మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో హోంశాఖమంత్రి రాజ్‌నాథ్‌సింగ్ నేతృత్వంలోని కమిటీ ఈ ముసాయిదా రూపొందించింది. విదేశీవ్యవహారాల శాఖ మంత్రి సుష్మాస్వరాజ్, ఆర్థికమంత్రి అరుణ్‌జైట్లీ, న్యాయశాఖమంత్రి రవిశంకర్ ప్రసాద్, సహాయమంత్రి పీపీచౌదురి కమిటీలో ఉన్నారు. అయితే షరియత్ చట్ట ప్రకారం తెలిపే ట్రిపుల్ తలాక్‌కు ఈ చట్టం వర్తించదు. తక్షణ తలాక్ బాధితులరాలు న్యాయస్థానంలో తనకోసం, పిల్లలకోసం భర్తను మనోవర్తిని కోరే హక్కు ఈ చట్టం కల్పిస్తుంది. బాధితురాలు తన విడాకుల కేసు తేలేవరకు మైనర్ పిల్లలను తనకప్పగించాలని కోరుతూ మెజిస్ట్రేట్‌ను ఆశ్రయించవచ్చు. రూపొందించిన ముసాయిదా ప్రకారం ఒకేసారి ట్రిపుల్ తలాక్ చెప్పడం, రాయడం, వాట్సప్, మేసేజ్, ఈమెయిల్‌ల్లో తలాక్ ..తలాక్..తలాక్..అని రాయడం.. లేదా పలకడం చట్టవ్యతిరేకంగా గుర్తించి, అప్పటికప్పుడు భార్యను

- మిగతా 2 లో



## పడగవిప్పిన మతోన్మాదం

(డిసెంబర్ 6,1992 బాబ్రీమసీదు విధ్వంసం సందర్భంగా)

ప్రపంచమంతా ప్రాచీన కట్టడాలను పదిల పరచుకొని వారసత్వ సంపదగా గుర్తిస్తూ గొప్పగా ప్రదర్శించుకుంటుంటే మన దేశంలో మతం, కులం , ప్రాంతం పేరుతో వాటిని సర్వనాశనం చేస్తున్నాం. అందుకు ఉదాహరణే బాబ్రీ మసీదు ఉదంతం.

- 3 లో



1



2

## అద్భుత రాజధాని నమూనాలు

## ఎస్వీయూకి మహిళా రిజిస్ట్రార్‌గా అనురాధ

శ్రీవెంకటేశ్వరా యూనివర్సిటీ రిజిస్ట్రార్ (ఎస్వీయూ)గా హోంసైన్సు శాఖకు చెందిన ప్రొఫెసర్ ఆర్కే అనురాధతో వర్సిటీ వైస్ ఛాన్సలర్ పదవీ ప్రమాణం చేయించారు. మొదటిసారి ఈ పదవిని చేపట్టిన మహిళగా ప్రొ.అనురాధ గుర్తింపు పొందారు. రిజిస్ట్రార్‌గా ప్రొఫెసర్ ఎండీ దేవరాజుల రాజీనామా చేయగా ఆ స్థానంలో ఆమె నియమితులయ్యారు. వర్సిటీ ప్రొఫెసర్లు, సిబ్బంది ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు.

**- రాజధాని వార్తలు ప్రతినిధి, తిరుపతి**



# పేరుకే మహిళా ప్రాధాన్యం



గ్లోబల్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ సమిట్ తెలంగాణ ప్రభుత్వం అంగరంగ వైభవంగా నిర్వహించింది. అమెరికా వెళ్లిన ఇవాంక ట్రంప్ ఎక్కడా లోపం లేకుండా బాగా నిర్వహించారని చెప్పడం దీనికి ఉదాహరణ. అయితే లోపం ఏమిటంటే 50 శాతం మంది మహిళలు పాల్గొన్న ఈ కార్యక్రమంలో తెలంగాణ మహిళా మంత్రులు ఒక్కరూ కూడా పాల్గొనలేకపోవడం (ప్రభుత్వంలో ఒక్క మహిళా మంత్రికూడా లేరు), కేసీర్ కూతురు కవిత కూడా ఈ కార్యక్రమాల్లో ఎక్కడా కనిపించకపోవడం అందరికీ ఆశ్చర్యం కలిగించింది. సాక్షాత్తూ అగ్రదేశ అధ్యక్షుడు పాల్గొన్న ఈ కార్యక్రమంలో కేసీఆర్ కొడుక్కి ప్రమోషన్ ఇచ్చుకునేటట్లు ప్రచారం, అవకాశం కల్పించారుగాని కూతురిని మాత్రం బతుకమ్మ ఆటలకే పరిమితం చేశారు. దేశంలోని మహిళలు ఎంటర్‌ప్రెన్యూరర్స్‌గా ఎదగటానికి ప్రభుత్వాలు ఎంతటి సహకారాన్ని అందిస్తాయో దీన్ని బట్టే అర్థం చేసుకోవచ్చు.

ఈ కార్యక్రమంలో నగర ప్రధమ పౌరుడు మేయర్ ఆచూకీ ఎక్కడా లేదు. అంతా కేసీఆర్, కేటీఆర్‌ల మయం అయిపోయింది. కేటీఆర్ ఒక సామాన్య వ్యక్తిలా ఇవాంకాను ఇంప్రెస్ చేయడానికి ప్రయత్నించారు కాని, తన వ్యాపారాత్మక, భవిష్యత్ ప్రణాళికల ద్వారా మాత్రం ఆయన ఆమెను ఆకట్టుకోలేకపోయారు. అందుకు ఉదాహరణే ఆమెతో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ఇప్పటివరకు ఐటీ (ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ) రంగంతో ఆకట్టుకున్న హైదరాబాద్ ప్రస్తుతం మరో ఐటీతో మెరిసిపోతుందని ఆమెతో చెబుతూ ఐటీ అంటే ఇవాంక ట్రంప్ అని ఉవాచించడం అందుకు నిర్వచనంగా చెప్పవచ్చు. ఇవన్నీ చాలా సాదాసీదా చీప్ ట్రిక్స్. ఏది ఏమైనా మెచ్యూరిటీ, హుందాదనం, అవకాశాలను అందిపుచ్చుకునే నేర్పరితనం నాయకులు కలిగి ఉండటం చాలా ముఖ్యం.

### హైదరాబాద్‌ను వదిలిన ఇవాంకా పూనకం

ఇవాంకకు అడుగడుగునా అతిథి మర్యాదలు చేసి ఆమె ప్రాపకం కోసం ప్రయాసపడ్డారు. ఆమె కోసం ఆమె పర్యటించే స్థలాలను, రహదారులను ఆఘమేఘాలపై వందల కోట్లు వెచ్చించి అద్దంలా తయారుచేసిన తెలంగాణ ప్రభుత్వాన్ని చూసి ఆమెకు సుసంపన్నమైన నగరంగా భావించే అవకాశం ఉంది.రాష్ట్ర ముఖ్యమంత్రి నుంచి ప్రధాని వరకు అందరూ ఆమెకు రెడ్ కార్పెట్ పరిచి అ(తి)త్యంత గౌరవ

- మిగతా 4 లో

జె.మనోజ్ కుమార్ 9640811333

సాయి గణేష్ ట్రేడర్స్




అడ్రస్సు : యన్.టి.ఆర్ సర్కిల్, మెయిన్ రోడ్, వెలగపూడి,గుంటూరు జిల్లా, (అమరావతి సచివాలయ ప్రాంతం)-522503.
E mail : sgtvelagapudi@gmail.com

# రాజధాని వార్తలు

కలం


## ప్రజాస్వామ్యం పరిహాసం

ప్రతిపక్షాలు అసెంబ్లీని బాయ్‌కాట్ చేయడం, అధికారపక్షం సభ్యులు, మంత్రులు గైర్హాజరు, అసెంబ్లీ జరుగుతున్న రోజుల్లో కూడా జంప్‌జిలానీలు నిస్సిగ్గుగా పార్టీలు మారుతూ ప్రజాస్వామ్యాన్ని పరిహాసం చేయడాన్ని ప్రజలు జీర్ణించుకోలేకపోతున్నారు. ప్రజాస్వామ్యం అంటే ప్రజలకోసం, ప్రజల చేత, ప్రజలే ఏర్పాటు చేసుకున్న ప్రభుత్వపాలన. పార్టీ ఫిరాయింపులకు కారణం అధికారపార్టీ చేస్తున్న అభివృద్ధి పనులకు, ప్రతిపక్షం అసహాయతగా ప్రజలు గుర్తించరు. ఆయా పార్టీల ద్వారా ఎన్నుకుని విజయం చేకూర్చిన అభ్యర్థులు ఆ పార్టీలను ఫిరాయించడం తమను అవమానించడంగానే ప్రజలు భావిస్తున్నారు.

విపక్ష సభ్యుల ఫిరాయింపులకు అధికారసభ్యులు పాల్పడు తున్నారన్న ఆరోపణతో ప్రతిపక్షం అసెంబ్లీ సమావేశాలను బహిష్కరిస్తే వారులేని అసెంబ్లీకి రావడానికి అధికార సభ్యులు ఆసక్తి చూపడంలేదు.

ఫిరాయింపుదారులతో కలిపి ఇప్పటివరకు దాదాపు 125 మంది సభ్యులు అధికారపక్షంలో ఉండగా వారిలో సగం మందికూడా సమావేశాలకు హాజరుకావడం లేదు. గతవారం ప్రారంభంలో 9.30కు అసెంబ్లీ ప్రారంభం కాగా సభ్యులు లేకపోవడంతో స్పీకర్ కోడెల శివప్రసాద్ ఆయన గదిలోనే కూర్చొని సభ్యులు వచ్చేవరకు ఎదురు చూశారు. అయినా అరకొర సభ్యులే హాజరయ్యారు. దీంతో ఆరోజు ముఖ్యమంత్రి ఎమ్మెల్యేలకు గట్టిగా వార్నింగ్ ఇచ్చి, తర్వాతి రోజు ఆయన కూడా హాజరైనా అప్పటికి వచ్చిన సభ్యులంతా ఆయన వెళ్లిపోగానే సభ నుంచి నిష్క్రమించడం గమనార్హం. హజరైన సభ్యులు అడిగిన ప్రశ్నలకు సమాధాన మిచ్చేందుకు మంత్రులు లేరు. చాలా సమస్యలను హాజరైన ఒకరిద్దరు మంత్రులు నోట్ చేసుకొని ఆయా మంత్రులకు తెలియ చేస్తామన్న సమాధానాన్నే వెలువరించారు. ప్రతిపక్ష సభ్యుల గైర్హాజరీతో వారి జీతభత్యాలు అదనపు అలవెన్స్‌లు కట్ చేస్తామన్న మంత్రులు వారి వర్గంలోని ఎమ్మెల్యేలకు కూడా దీన్ని వర్తింపచేస్తే బాగుంటుంది. ప్రజలకు జవాబుదారీగా ఉండాల్సిన మంత్రులు, సభ్యులు నిర్లక్ష్యంగా ప్రవర్తించడం ప్రజలను తీరని వెతలపాలు చేస్తోంది. ఏదిఏమైనా ప్రజలు అన్నింటినీ గమనిస్తున్న విషయం అధికారపక్షం గుర్తెరగాలి.

ప్రతిపక్షం లేని అసెంబ్లీలో సమగ్ర చర్చలు జరపకుండా వివాదాస్పద భూసేకరణ బిల్లుకు కూడా ఆమోదం తెలిపారు. 2013లో రూపొందించిన ఈ బిల్లుకు 12 సవరణలు చేయడం రానన్ను రోజుల్లో సామాన్య ప్రజలకు చుక్కలు చూపుతుందనడంలో ఎటువంటి సందేహం లేదు. దీనిద్వారా రైతులకు పునరావాసం లేకుండా పరిహారంతోనే సరిపెట్టవచ్చు. స్థానిక సంస్థలకు ఎటువంటి అధికారం లేకుండా కలెక్టర్లకు మాత్రమే అధికారం కట్టబెడుతూ ఏపీ సర్కార్ తీసుకున్న కఠిన నిర్ణయంతో రాష్ట్ర ప్రయోజనంపేరిట విచ్చలవిడిగా భూములను సొంతం చేసుకునే అధికారాన్ని ప్రభుత్వం సొంతం చేసుకుంది. ఒకేసారి చెల్లించే భారీమొత్తంలోనే పునరావాసం, రీసెటిల్‌మెంట్ ఉంటుంది. దీనిని ఆధారం చేసుకొని గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేస్తారు. ప్రభుత్వం భూములను స్వాధీనంచేసుకున్న తర్వాత రిజిస్ట్రేషన్ అవసరం ఉండదు, అంతేకాదు కోర్టులో కేసులు దాఖలు చేసినా ప్రస్తుత బిల్లు ప్రకారం కోర్టు తీర్పు వరకు వేచి ఉండనవసరం లేదు. ఇది రైతుల పాలిట శాపంగా మారనుంది. ఈ ప్రభుత్వం రైతులకు వ్యతిరేక నిర్ణయాలు తీసుకుంటూ ముందుకు పోతుందనడానికి ఇదొక ఉదాహరణ. కార్పొరేట్ పారిశ్రామిక వర్గాలకు అనుకూలంగా మలచిన ఈ బిల్లుకు ప్రజలంతా నిరసన తెలుపుతున్నారు.




## మన కోసం

| | | | |
|---|---|---|---|
| శ్రీ విజయలక్ష్మీ జనరల్ స్టోర్స్ | తుళ్ళూరు | చందోలు సత్యనారాయణ | 9441411432 |

**రెస్టారెంట్స్**

| | | | |
|---|---|---|---|
| బిర్యానిస్ | విజయవాడ | బిర్యానిస్ | 7032202222 |
| స్వాగత్ మెస్(వెజ్) | మల్కాపురం | చిగురుపాటి | 90329 58580 |
| ఎస్.ఆర్.కె. గ్రాండ్ | మందడం | శ్రీనివాస్ | 9553023388 |

**షాప్స్**

| | | | |
|---|---|---|---|
| రేమాండ్స్‌టైలర్స్ | తుళ్ళూరు | ఎస్.కె. జాని | 9492470426 |
| వర్షిత ఫోటోస్టాట్ | రాయపూడి | పోతురాజు | 9985853188 |
| బిస్మిల్లా పెయింటింగ్ వర్క్స్ | రాయపూడి | షేక్. మజీదు | 7095880828 |
| కె.జి .ఎన్. కారు ట్రావెల్స్ | రాయపూడి | ఎస్.కె.సుబాని | 97040 74820, |
| వైభవ్ డ్రెస్సెస్ | తుళ్ళూరు | ఎస్‌వి. పున్నారావు | 9848407935 |
| చైతన్య గోదావరి బ్యాంకు | రాయపూడి | | 08645244266 |
| ఉంగరాల హుస్సేన్ టెంట్‌హౌస్ | రాయపూడి | ఉంగరాలఖాజ | 9441275466 |
| అంజుమన్ టెంట్ హౌస్ | రాయపూడి | పఠాన్ బాషా ఖాన్ | 9502085516 |

**ట్రేడర్స్**

| | | | |
|---|---|---|---|
| సాయి గణేష్ | వెలగపూడి | జొన్నలగడ్డ మనోజ్ కుమార్ | 7382371111 |
| శ్రీ చంద్రిక | రాయపూడి | కోలా శ్రీనివాసరావు | 908073516 |

**మ్యారేజీ లింగ్స్**

| | | |
|---|---|---|
| షేక్ జానీ | విజయవాడ | 9985394613 |

# రాజకీయాల్లోకి వచ్చే ఉద్దేశం లేదు

### ఆర్బీఐ మాజీ గవర్నర్ రఘురాం రాజన్



**ఢిల్లీ :** రాజకీయాల్లోకి వచ్చే ఉద్దేశమే లేదని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మాజీ గవర్నర్ రఘురాం రాజన్ స్పష్టం చేశారు. ఇప్పుడు చేస్తున్న బోధనా వృత్తి తనకు ఎంతో సంతృప్తినిస్తోందని తెలిపారు. ఈ మేరకు ఓ విదేశీ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో రాజన్ ఈ విషయాలను వెల్లడించారు. 'రాజ్యసభ ఆఫర్ గురించి చెప్పడానికి ఏం లేదు. ఆర్బీఐ గవర్నర్‌గా ఉన్నప్పుడు ప్రజలు నేను అకాడమిక్ వైపు వెళ్లాలనుకున్నారు. ఇప్పుడు నేను ప్రొఫెసర్‌గా ఉంటే... ఇంకెక్కడికో వెళ్లాలని అనుకుంటున్నారు. ప్రొఫెసర్‌గా నేను చాలా ఆనందంగా ఉన్నారు. రాజకీయాల్లోకి వచ్చే ఉద్దేశమే లేదు. ఈ విషయంపై నా భార్య కూడా వద్ద స్పష్టంగా చెప్పేసింది' అని రాజన్ అన్నారు. రఘురాం రాజన్‌కు ఆమ్‌ఆద్మీపార్టీ రాజ్యసభ సీటు ఆఫర్ చేస్తున్నట్లు ఇటీవల వార్తలు వచ్చిన విషయం తెలిసిందే. అయితే అలాంటిదేమి లేదని అప్పట్లో రాజన్ కార్యాలయం కూడా ప్రకటన విడుదల చేసింది.

**ఉద్యోగాల్లో రిజర్వేషన్లు వ్యవస్థకు నష్టమే**

రాజకీయాల గురించే గాక.. భారత ఆర్థిక ప్రగతి గురించి కూడా రాజన్ ఈ సందర్భంగా మాట్లాడారు. స్వల్పకాలిక రాజకీయ పరిష్కారమైన ఉద్యోగ రిజర్వేషన్లు దేశ వ్యవస్థకు నష్టం కలిగిస్తాయని రాజన్ అభిప్రాయపడ్డారు. వ్యవస్థ పటిష్టంగా ఉండాలంటే కొత్త ఉద్యోగ అవకాశాలు సృష్టించాలన్నారు. 'రిజర్వేషన్ల పేరుతో ఉద్యోగాల్లో వివక్ష ఇప్పుడు పెద్ద సమస్య. భారత్‌లోనూ ఈ సమస్య ఉంది. ఆర్థిక ప్రగతికి ఇది చాలా నష్టదాయకం. దీనికంటే కొత్త ఉద్యోగాలను సృష్టించడం వల్ల దేశం అభివృద్ధి చెందుతుంది' అని పేర్కొన్నారు.

## అమరావతికి రానున్న అంతర్జాతీయ స్థాయి స్కూల్

**రాజధాని వార్తలు ప్రతినిధి,విజయవాడ :** అమరావతి కేంద్రంగా త్వరలో అంతర్జాతీయ స్థాయి స్కూల్ క్యాంపస్‌ను ఏర్పాటు చేయబోతున్నారు. ఇందుకు సంబంధించిన పరస్పర ఒప్పంద పత్రాలను సీఎం చంద్రబాబు నుంచి స్కూల్ బృందం అందుకుంది. సెక్రటేరియట్‌లోని సీఎం చాంబరులో చంద్రబాబును కలిసిన సింగపూర్ బృందం అంతర్జాతీయ స్కూల్ వసతి సౌకర్యాలపై వివరించారు. ప్రీమియర్ ఇంటర్నేషనల్ ఎడ్యుకేషన్ ఇనిస్టిట్యూషన్, గ్లోబల్ ఇండియన్ ఇంటర్నేషనల్ స్కూల్ (జీఐఐఎస్) పేరుతో రూపుదిద్దుకోబోతున్న ఈ స్కూల్ ఏపీ రీజియన్ డెవలప్‌మెంట్ అథారిటీ (సీఆర్‌డీయే)తో ఒప్పందం కుదుర్చుకున్నారు. ఈ ఒప్పందంలో భాగంగా ఇంటర్నేషనల్ స్కూల్ క్యాంపస్‌ను ఏర్పాటు చేయబోతున్నట్లుగా నిర్వాహకులు తెలియజేస్తున్నారు. రూ.50 కోట్ల పెట్టుబడితో, రెండువేల మంది విద్యార్థులకు సౌకర్యవంతంగా క్యాంపస్‌ను రూపొందించబోతున్నట్లుగా తెలిపారు. ఈ సందర్భంగా ఇండియన్ ఇంటర్నేషనల్ స్కూల్ చైర్మన్ కో-ఫౌండర్ అతుల్ తెముర్నికర్ మాట్లాడుతూ దేశంలో నూతన క్యాంపస్‌లను ఏర్పాటుచేసి, అంతర్జాతీయ విధానాలను విద్యలో అమలుచేయాలను కుంటున్నట్లుగా వివరించారు. తమ ఆలోచనలకు అనుగుణంగా అమరావతిలో క్యాంపస్ ఏర్పాటుచేసేందుకు ఏపీసీ ఆర్‌డీయే ఆహ్వానించడం ఆనందంగా ఉందన్నారు. అనంతరం డైరెక్టర్ ఆడ్రీటాన్ (ఎకనమికల్ డెవలప్‌మెంట్) మాట్లాడుతూ సింగపూర్ ఎడ్యుకేషన్ ఇనిస్టిట్యూషన్ జీఐఐఎస్ ఇక్కడకు రావడం చాలా సంతోషంగా ఉందని, సింగపూర్ కంపెనీలతో అమరావతి పార్టనర్ షిప్ కార్యాలయం చాలా సన్నిహితంగా పనిచేయడంతో పాటు ఏపీలో అవకాశాలను అన్వేషిస్తుందని, స్థానిక మార్కెట్ అవసరాలు, వ్యాపార పరిస్థితులను అర్థం చేసుకోవడంలో వారికి పూర్తి స్థాయిలో సహకరిస్తామని అన్నారు. దేశంలో జీఐఐఎస్‌కు నోయిడా, పూణె, అహ్మదాబాద్, హైదరాబాద్, సూరత్, బెంగళూరులో క్యాంపస్‌లు ఉన్నాయి.

### లోకసభ సెక్రటరీ జనరల్‌గా స్నేహలత

**తొలి మహిళగా రికార్డ్**



న్యూఢిల్లీ : ఐఏఎస్ అధికారి స్నేహలత శ్రీవాత్సవను లోకసభ నూతన జనరల్ సెక్రటరీగా నియమితులైన మొదటి మహిళగా స్నేహలత రికార్డుల్లోకెక్కారు. స్నేహలత డిసెంబర్ 1న బాధ్యతలు తీసుకుని, నవంబర్ 30, 2018 వరకు పదవిలో కొనసాగనున్నారు. ప్రస్తుతం జనరల్ సెక్రటరీ వ్యవహారాలు చూస్తున్న అనూప్ మిశ్రా నుంచి ఆమె బాధ్యతలు స్వీకరించనున్నారు. 1982 మధ్యప్రదేశ్ ఐఏఎస్ కేడర్‌కి చెందిన ఆమె గతంలో న్యాయ ఆర్థిక మంత్రిత్వ శాఖల్లో పనిచేశారు. రాజ్యసభ మహిళా సెక్రటరీ జనరల్‌గా రమాదేవి ఇప్పటికే రికార్డుల్లోకి విషయం విదితమే.

### ప్రొఫెసర్ సాయిబాబాను విడుదల చేయాలి

**విజయవాడ :** అంగవైకల్యంతో ఉన్నప్పటికీ ఆదివాసీయులు, దళిత హక్కుల కోసం అవిశ్రాంతంగా పోరాడుతున్న ఢిల్లీ యూనివర్సిటీప్రొఫెసర్ సాయిబాబా, అతని సహచరులను అరెస్టు చేయడం అన్యాయమని, తక్షణం బెయిల్‌పై విడుదల చేయాలని ప్రొఫసర్ సాయిబాబా విడుదల పోరాట కమిటీ సభ్యులు టి. ఆంజనేయులు, అరసవిల్లి కృష్ణ డిమాండ్‌చేశారు. విజయవాడ ప్రెస్‌క్లబ్‌లో వారు విలేకరులతో మాట్లాడుతూ ప్రొఫసర్ సాయిబాబా,అతని సహచరులపై మహారాష్ట్ర పోలీసులు తప్పుడు అభియోగాలు మోపి జీవితఖైతు శిక్ష పడేలా కోర్టులను నమ్మించారన్నారు. జైలులో తీవ్ర అనారోగ్యానికి గురైన సాయిబాబాను బెయిల్‌పై విడుదల చేయాలని దేశవ్యాప్త ఆందోళనలు కొనసాగుతున్నా ప్రభుత్వం స్పందించకపోవడం అన్యాయమన్నారు. తక్షణం బెయిల్‌పై విడుదల చేయాలన్నారు. కె.ఎస్. పి.ఎస్ నాయుకులు టి. శ్రీరాము, పి.కె.ఎస్ సహాయ కార్యదర్శి జి. శ్రీనివాసరావు, బి. కొండారెడ్డి యం. క్రాంతికుమార్ పాల్గొన్నారు.

### జనవరి 5 నుంచి విజయవాడలో క్రెడాయ్ ప్రాపర్టీషో

**రాజధాని వార్తలు ప్రతినిధి, అమరావతి :** రాష్ట్రంలో అతిపెద్ద ప్రాపర్టీ షో వచ్చే జనవరి 5 నుంచి 8 వరకు విజయవాడలో జరగనుంది. నగరంలోని ఏ1 కన్వెన్షన్ సెంటర్‌లో ఈ ప్రాపర్టీ షోను నిర్వహించనున్నట్లు క్రెడాయ్ ఏపీ చాప్టర్ అధ్యక్షులు ఎ.శివారెడ్డి తెలిపారు. ఈ ప్రదర్శనలో బిల్డర్లతో పాటు ఇంటీరియల్ డిజైన్లు.. గృహాలంకరణ, ఎలక్ట్రికల్స్, ఫైనాన్స్ సంస్థలు కలిసి 75 స్టాళ్లను ఏర్పాటుచేస్తున్నట్లు ఆయన చెప్పారు. విజయవాడలో జరిగిన ఒక కార్యక్రమంలో ఈ ప్రోపర్టీ షోకు సంబంధించిన బ్రోచర్‌ను స్థానిక ఎంపీ కేశినేని నాని విడుదల చేశారు.

### సీఆర్‌డీఏకు 769 ఎకరాల దేవాదాయశాఖ భూములు

**రాజధాని వార్తలు ప్రతినిధి, అమరావతి :** రాజధాని ప్రాంతంలో 23 గ్రామాల పరిధిలో దేవాదాయ శాఖకు చెందిన భూములను రాజధాని ప్రాంతఅభివృద్ధి ప్రాధికార సంస్థ (సీఆర్‌డీఏ) కు బదిలీ చేస్తూ ఆశాఖ కమిషనర్ ఉత్తర్వులిచ్చారు. రాజధాని ప్రాంతంలో దేవాదాయశాఖకు 1096.31 ఎకరాల ఆలయ భూములున్నాయి. వీటిని భూసమీకరణ కింద సీఆర్‌డీఏకు అప్పగించారు. దేవాదాయశాఖ ఇచ్చిన భూమిలో 182 ఎకరాలను సంబంధించి కొందరు రైతులు తమకు చెందిన భూములని అభ్యంతరం తెలపడంతో సీఆర్‌డీఏ పెండించగ్‌లో పెట్టింది. దీంతోపాటు 41.08 ఎకరాలు చెరువు భూములు కావడంతో సీఆర్‌డీఏ తిరస్కరించింది. పెనుమాక, ఉండవల్లి గ్రామాల పరిధిలో 74.56 ఎకరాలకు సంబంధించి సీఆర్‌డీఏ వాణిజ్య, నివాస ప్లాట్లు కేటాయించకపోవడంతో వాటిని దేవాదాయశాఖ బదిలీ చేయలేదు. వివాదాలు లేని 769 ఎకరాలను దేవాదాయశాఖ తొలివిడతగా సీఆర్‌డీఏకు బదిలీ చేసింది.

# త్వరలోనే కొత్త పీఆర్‌సీ

### ప్రభుత్వ పరిశీలనలో డీఏ బకాయిలు : యనమల

**రాజధాని వార్తలు ప్రతినిధి- అమరావతి :** కొత్త వేతన సవరణ కమిటీ (పీఆర్‌సీ) ఏర్పాటు అంశం ప్రభుత్వ పరిశీలనలో ఉన్నట్లు ఆర్థిక, శాసనసభ వ్యవహారాల మంత్రి యనమల రామకృష్ణుడు వెల్లడించారు. త్వరలోనే దీనిపై ప్రభుత్వం నిర్ణయం తీసుకోనున్నట్లు చెప్పారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు పెండింగ్‌లో ఉన్న డీఏ చెల్లింపు, వేతన సవరణ బకాయిల చెల్లింపు, ప్రతిపాదన ప్రభుత్వం క్రియాశీలక పరిశీలనలో ఉందన్నారు. అసెంబ్లీ శీతాకాల సమావేశాల్లో భాగంగా సభలో ఈ విషయాన్ని మంత్రి యనమన చెప్పారు. అయితే కొత్త పీఆర్‌సీ ఏర్పాటు, పెండింగ్ డీఏ చెల్లింపు, వేతన సవరణ బకాయిల చెల్లింపు అంశంపై ఆయన ఎలాంటి స్పష్టత ఇవ్వలేదు. వాస్తవానికి వైసీపీకి చెందిన ఉరవకొండ ఎమ్మెల్యే వై విశ్వేశ్వరరెడ్డి ఈ ప్రశ్నవేశారు. అయితే వైసీపీ అసెంబ్లీ సమావేశాలను బహిష్కరించటంతో ఆయన సమావేశాలకు హాజరుకాదు. దీంతో ఈ ప్రశ్నపై మంత్రి యనమలతో స్పీకర్ డాక్టర్ కోడెల శివప్రసాదరావు సమాధానం మాత్రమే చెప్పించారు. సభలో ఉన్న ఇతర సభ్యులెవ్వరూ కొత్త పీఆర్‌సీ, పెండింగ్ డీఏ, వేతన సవరణ బకాయిల అంశాన్ని ప్రస్తావించలేదు.

# రాజ్‌పుత్‌లను పట్టించుకోరా?

- హర్యానా సీఎంపై బీజేపీ మీడియా చీఫ్ ఆగ్రహం
- పదవికి రాజీనామా

**చండీఘర్ :** హర్యానా ముఖ్యమంత్రి మనోహర్ లాల్ ఖట్టర్‌పై ఆ రాష్ట్ర బీజేపీ నేత సూరజ్‌పాల్ అమూకి కోపమొచ్చింది. పార్టీ రాష్ట్ర మీడియా విభాగం పదవికి ఆయన రాజీనామా చేశారు. వాస్తవంగా పద్మావతి చిత్ర కథానాయిక దీపికా పడుకొనే, దర్శకుడు సంజయ్ లాలీ భన్సాలీ తల నరికిన వారికి రూ. 10 కోట్లు ఇస్తానని ప్రకటించి బీజేపీలో వివాదానికి కారణమైన నాయకుడు సూరజ్‌పాల్. ఇలాంటి వివాదాస్పద వ్యాఖ్యలపై బీజేపీ రాష్ట్ర శాఖ వివరణ అడగటంతో ఆయన ఆగ్రహం చెందారు.సూరజ్‌పాల్‌కు బీజేపీ షోకాజు నోటీసు కూడా ఇచ్చింది. ఆయన తన రాజీనామా లేఖను బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు సుభాష్ బలారాకు వాట్సాప్ ద్వారా పంపారు. ముఖ్యమంత్రి ఖట్టర్ జరిగిన కర్నిసేన ప్రతినిధుల సభకు గైర్హాజరు కావడం తనను తీవ్రంగా బాధించిందని, అందకే రాజీనామా చేస్తున్నానని సూరజ్‌పాల్ ఆ లేఖలో పేర్కొన్నారు. వాస్తవానికి కర్నిసేన సభకు హాజరవుతున్నట్టు ముఖ్యమంత్రి చెప్పలేదు. రాజ్‌పుత్ వర్గాలే సీఎం సభకు వస్తున్నట్టు ప్రచారం చేసుకున్నాయి. చారిత్రక వాస్తవాలను వక్రీకరిస్తున్నారని ఆరోపిస్తూ పద్మావతి సినిమాపై రాజ్‌పుత్‌లు ఆగ్రహం వ్యక్తం చేస్తున్న విషయం విదితమే. గడచిన కొన్నేళ్లుగా తాను పార్టీ కోసం చిత్తుశుద్ధితో పనిచేస్తున్నానని, ముఖ్యమంత్రి మాత్రి కోటరీ కౌగిట్లో బందీగా మారి, పార్టీ కార్యకర్తలు, నాయకులను పట్టించుకోవడం లేదని సూరజ్‌పాల్ నిశితంగా విమర్శించారు. తాను బీజేపీ సాధారణ కార్యకర్తగానే కొనసాగుతానని పేర్కొన్నారు.

**ఫరూక్ చెంప పగులగొడతా :** నేషనల్ కాన్ఫరెన్స్ నేత ఫరూక్ అబ్దుల్లాను లాల్‌చౌక్ వద్ద చెంప పగటగొట్టలన్నది తన కలని సూరజ్ పాల్ విలేకరులతో అన్నారు. దమ్ముంటే అక్కడ తనను కలవాలని ఫరూక్‌కు సవాల్ విసిరారు.

## బడిపిల్లలకు తంటాలు

(మొదటిపేజీ తరువాయి)

వండేందుకు కుకింగ్ ఏజెన్సీకి సూచనలు ఇవ్వడంతోపాటు బియ్యం ఇవ్వాల్సివుంది. ఒక తరగతిలో 30 మంది విద్యార్థులుంటే వారిలో 20 మంది వేలిముద్రలు పడి మరో 10 మందివి నమోదు కాని పరిస్థితి ఉంది. ఈ పదిమంది విద్యార్థులు పాఠశాలకు వచ్చినా వేలిముద్ర పడకపోవడంతో వారు గైర్హాజరయినట్లుగా పరిగణించాల్సి వస్తోంది. సోమ,బుధ, శుక్రవారాల్లో పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకంలో ఇవ్వాల్సిన కోడిగుడ్డుకు కూడా వేలిముద్రలు పడని విద్యార్థులకు ఈ ప్రక్రియతో విఘాతం కలుగుతోంది.

**పారదర్శకత కోసమే..**

పాఠశాలల్లో విద్యార్థులు, టీచర్ల హాజరు ఇతర వ్యవహారాలలో పారదర్శకత కోసమే జిల్లాలో బయోమెట్రిక్ విధానాన్ని మొదటి విడతగా 8,9,10 తరగతుల్లో ప్రవేశపెట్టామని విద్యాశాఖాధికారులు చెబుతున్నారు. బయోమెట్రిక్‌లో నమోదైన విద్యార్థుల, ఉపాధ్యాయుల హాజరు నేరుగా పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్‌కు చేరుతుంది. దీంతో విద్యార్థుల, ఉపాధ్యాయుల సంఖ్యను సర్వర్ ద్వారా తెలుసుకు నేందుకు అధికారులకు అవకాశం ఉంది. జిల్లావ్యాప్తంగా 2,324పైగా ప్రభుత్వ పాఠశాలల్లో ఈ విధానాన్ని ఒక్కసారిగా ప్రవేశపెడితే ఇబ్బందులు తలెత్తుతాయనే కారణంతోనే మొదటి విడతగా 8,9,10 తరగతుల్లో ఈ విధానాన్ని అమలు చేస్తున్నామని చిన్న చిన్న సమస్యలుంటే సరిదిద్దు తామని విద్యాశాఖాధికారులు చెబుతున్నారు.

## తక్షణ తలాక్‌కు మూడేళ్ల జైలు

(మొదటిపేజీ తరువాయి)

ఇంటినుంచి బయటకు గెంటటాన్ని నేరంగా పరిగణిస్తారని కమిటీ సభ్యులు వెల్లడించారు. జమ్ముకాశ్మీర్‌కు తప్ప ఈ చట్టం దేశంలోని అన్నిరాష్ట్రాలకు వర్తిస్తుంది. ఈ కేసును నాన్‌బెయిల్‌బుల్ కేసుగా పరిగణించి, అక్రమంగా విడాకులు పొందాలనుకునే భర్తలకు మూడేళ్ల జైలుశిక్ష, అపరాధరుసుం విధిస్తారు. దేశవ్యాప్తంగా ఇప్పటివరకు తక్షణ తలాక్ కేసుల 177 నమోదయ్యాయని, 66 కేసుల్లో సుప్రీం కోర్టు ఆదేశాలు జారీ చేసిందన్నారు. ఈ కేసుల్లో ఉత్తరప్రదేశ్ అగ్రస్థానంలో ఉండగా, కేంద్ర ప్రభుత్వం ఈ కేసులను అరికట్టేందుకు చర్యలు తీసుకుంటోంది. ఈ కేసుల పరిష్కారంలో గృహ హింస చట్టం కూడా తోడ్పడుతుందని ప్రధానమంత్రిత్వ కార్యాలయానికి మహిళల అభ్యర్థనలు వెల్లువెత్తుతున్నాయని కమిటీ పేర్కొంది. సర్కారియా కమిషన్ సిఫార్సుల మేరకు కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాల నిర్ణయాలను తెలపాల్సిందిగా కోరింది. అన్ని రాష్ట్రాల నుంచి సలహాలు వెలువడిన తర్వాత న్యాయ శాఖ శీతాకాల పార్లమెంటులో ఈ బిల్లును కేంద్రం ప్రవేశ పెట్టనుంది. పార్లమెంటులో ఈ బిల్లుకు ఆమోదం తెలుపగానే రాష్ట్రపతి ఆమోదం కోసం పంపుతారు. చట్టం రూపొందించిన రోజుకంటే ముందుగా ఉన్న కేసులను కూడా ఈ చట్ట ప్రకారం విచారించే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. ఒకసారి త్రిపుల్ తలాక్ పొందిన మహిళలకు ముస్లిం మత పెద్దల నుంచి ఎటువంటి సహాయసహకారాలు అందకపోవడంతో చట్టం రూపొందించడం అనివార్యమైంది. షరియత్ చట్టాలు చెల్లుబాటు తో పోలీసులు కూడా కేసు నమోదు చేయలేకపోతున్నారు. ఈ ఏడాది ఆగస్టులో త్రిపుల్ తలాక్ చట్టవ్యతిరేకమైందిగా సుప్రీంకోర్టు తీర్పు వెలువరిస్తూ ఆరునెలల్లో చట్టం చేయమని కేంద్రాన్ని కోరిన విషయం తెలిసిందే.


## రాయపూడిలో ఇళ్లస్థలాల పంపిణీ

**రాయపూడి నిర్వాసితులకు ప్లాట్ల కేటాయింపు**

**రాజధాని వార్తలు ప్రతినిధి, రాయపూడి :** సీడ్ యాక్సిస్ రోడ్డు నిర్మాణంలో స్థలాలు కోల్పోయిన వారికి ఇళ్లస్థలాలను పంపిణీ చేశారు. నిర్వాసితులైన 66 మందిలో 47 మందికి తొలివిడతలో లాటరీలో ప్లాట్లను కేటాయించారు. తాడకొండి నియోజక వర్గం ఎమ్మెల్యే శ్రావణ్‌కుమార్ నేతృత్వంలో లాటరీ ప్రక్రియలో స్థలాల కేటాయింపు జరిగింది. గృహ యజమానులకు ప్రస్తుతం ఉంటున్న ప్రాంతాల కంటే ఎంతో మెరుగ్గా ఉండే ప్రదేశాన్ని కేటాయించినట్లు ఆయన తెలిపారు. రహదారి నిర్మాణంలో ఇళ్లు కోల్పోయే వారు ఎట్టిపరిస్థితి లోనూ ఆందోళన చెందవద్దని మంచి ప్యాకేజీ ఇచ్చి ప్రభుత్వం తన మాట నిల బెట్టుకొందని ఆయన అన్నారు. పునరావాసం కల్పించేందుకు స్థానిక ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్‌కుమార్, సంయుక్త కలెక్టరు కృతికా శుక్లా విశేష కృషి చేసినట్లు ఏపీ సీఆర్‌డీఏ ల్యాండ్ డైరెక్టరు బీఎల్ చెన్నకేశవరావు చెప్పారు. జడ్పీటీసీ సభ్యుడు బెజవాడ నరేంద్రబాబు, ఎంపీపీ పద్మలత, రాయపూడి సర్పంచి నాగమణిమ్మ, కాంపిటెంట్ అథారిటీ అధికారి ఉమారాణి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## రాష్ట్రానికి రానున్న హనీవెల్

**మంత్రి లోకేశ్‌కు వెల్లడించిన సంస్థ ఉపాధ్యక్షుడు అక్షయ్**



**రాజధాని వార్తలు ప్రతినిధి, అమరావతి :** రాష్ట్రానికి ప్రఖ్యాత ఐటి సంస్థ హనీవెల్ రానున్నది. ఐటి శాఖ మంత్రి నారా లోకేశ్ బెంగళూరు పర్యటనలో భాగంగా హనీవెల్ సంస్థ ఉపాధ్యక్షుడు అక్షయ్‌తో సమావేశమయ్యారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టాల్సిందిగా ఈ సందర్భంగా లోకేశ్ ఆహ్వానించారు. సాఫ్ట్‌వేర్, ఏరోస్పేస్, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్, టర్బో జెట్స్ తయారీ లాంటి వివిధ సేవలు అందిస్తున్న హనీవెల్ రాష్ట్రానికి వస్తే సంపూర్ణ సహకారం అందిస్తామని అక్షయ్‌కు హామీ ఇచ్చారు. ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్, సెన్సార్ల ఏర్పాటు, డేటా అనలిటిక్స్, రియల్ టైమ్ గవర్నెన్స్ ద్వారా వ్యవసాయం, గ్రామీణాభివృద్ధిలో విప్లవాత్మక మార్పులు తీసుకొస్తున్నాయని అక్షయ్ వివరించగా.. సెన్సార్ల సహాయంతో ఓవర్‌హెడ్ ట్యాంకుల్లో ఆటో లిక్విడ్ క్లోరినేషన్ చేసేందుకు సహకారం అందించాలని లోకేశ్ కోరారు. తాము కార్యకలాపాలు విస్తరించే ఆలోచనలో ఉన్నామని అక్షయ్ చెప్పగా.. ఆంధ్రప్రదేశ్‌కు రావాలని లోకేశ్ ఆహ్వానించారు. దీంతో.. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతో కలసి పనిచేయడానికి తాము సిద్ధంగా ఉన్నామని అక్షయ్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఐటి శాఖ ముఖ్యకార్యదర్శి విజయానంద్, ఎపిఇఐటిఎసిఇఒ తిరుమలరావు తదితరులు పాల్గొన్నారు.

## పండలనేనికి సత్కారం





**రాజధాని వార్తలు ప్రతినిధి, ఉండవల్లి :** నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ తీర్పుపై ఉండవల్లి రైతులు ఆనందం వ్యక్తం చేస్తూ కేసు నమోదు చేసిన పండలనేని శ్రీమన్నారాయణను ఘనంగా సత్కరించారు. ఉండవల్లిలోని రామాలయం ఆవరణలో జరిగిన ఈ కార్యక్రమంలో పండలనేని తీర్పు వివరాలను రైతులకు తెలియచెప్పారు. షరతులతో కూడిన ఈ తీర్పులో రాజధాని నిర్మాణం చేయాలని ట్రిబ్యునల్ ఆదేశించిందని, దీంతో రైతులకు ఉరట కలిగిందన్నారు. కార్యక్రమంలో న్యాయవాది నిర్మల, స్థానికనేత బాలాజిరెడ్డి, శివకుమార్, స్థానికులు పాల్గొన్నారు.

## పంట ఫుల్..రేటు నిల్



**రాజధాని వార్తలు ప్రతినిధి, మంగళాపురం :** కృష్ణాజిల్లాలోని మంగాళపురం గ్రామ ప్రాంతంలో ఈ ఏడాది వరి పంట బాగా పండిందన్నారు. స్థానిక రైతు చంద్ర సుబ్బారావు మాట్లాడుతూ పంటలు విస్తారంగా పండినప్పటికి గిట్టుబాటు ధర రావట్లేదన్నారు. వరికి బస్తాకు రూ.2,000 మినుముకు రూ.7,000 కనీసం వస్తేనే పడిన కష్టానికి ఫలితం ఉంటుందన్నారు.

# పెన్షన్లపై పన్ను రాయితీ

**న్యూఢిల్లీ :** పెన్షనర్లకు పన్ను మినహాయింపు పరిమితిని పెంచాలని శశిథరూర్ ప్రతిపాదనలకు కేంద్రం అంగీకరించే అవకాశాలు కనిపిస్తున్నాయి. 2018 కేంద్రం బడ్జెట్ రూపొందుతున్న తరుణంలో ఏడాదికి ఐదు లక్షల రూపాయల పింఛనుదారులకు పన్ను మినహాయింపు ఇవ్వాలని పార్లమెంట్ సభ్యుడు శశిథరూర్ ప్రతిపాదించారు. 50 ఏళ్ల క్రితం రూపొందించిన ఆదాయపు పన్ను చట్టం 1961లో మార్పులు చేయాలనే కేంద్ర ఆర్థిక మంత్రిత్వశాఖ నిర్ణయించిన నేపథ్యంలో ఈ అంశంపై ప్రభుత్వం ఆలోచిస్తోందని తెలిసింది. ఏడాదికి ఐదు లక్షల రూపాయలు పెన్షన్ పొందుతున్న వారికి పన్ను మినహాయింపు పరిమితిని పెంచాలని శశిథరూర్ చేసిన ప్రతిపాదనపై తనకు ప్రభుత్వం నుంచి అందిన సమాచారాన్ని థరూర్ తన ట్వీట్‌లో ప్రస్తావించారు. ఈ ప్రతిపాదనను పరిశీలిస్తున్నామని, 2018 ఆర్థిక బిల్లులో దీనిపై సమాధానమిస్తామని ప్రభుత్వం పంపిన సమాచారంలో ఉందని థరూర్ తెలిపారు. 80 సంవత్సరాల వయసు దాటి ఏడాదికి ఐదు లక్షల రూపాయల పెన్షన్ మించని పెన్షన్‌దారుడు పన్ను చెల్లించనవసరం లేదని నవంబర్ 14న ఇచ్చిన ప్రభుత్వ సమాచారంలో ఉంది. ప్రస్తుత 60 నుంచి 80 ఏళ్లు కలిగిన సీనియర్ సిటిజన్ పెన్షన్ ఏడాదికి మూడు లక్షలకు మించకపోతే ఆదాయపు పన్ను నుంచి మినహాయింపు ఉంది. కేంద్ర బడ్జెట్‌కు సంబంధించిన ప్రక్రియ ఇప్పటికే ప్రారంభం కాగా, ఫిబ్రవరిలో పార్లమెంట్‌కు ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ సమర్పించే అవకాశాలున్నాయి. ప్రస్తుతం ఆర్థికావసరాలను దృష్టిలో పెట్టుకుని కొత్తగా ప్రత్యక్ష పన్నులపై అధ్యయనానికి కేంద్రం గతవారం టాస్క్ ఫోర్స్‌ను ఏర్పాటుచేసింది. ప్రభుత్వానికి ఆరునెలల లోపు టాస్క్‌ఫోర్స్ సిఫారుసులు అందజేయాల్సి ఉంటుంది.

# హిజ్రా విజయం

## అవరోధాలను అధిగమించి నాటకాలు, నృత్యాల్లో ప్రతిభ



ఆమె





శరీరంతో అసహజ పరిణామం, మానసికంగా సంఘర్షణ, సమాజంలో ఎదురయ్యే చీత్కారాలు, వివక్ష, కుటుంబం నుంచి అందని సాంత్వన, ఆమెకు అవరోధంగా మారలేదు. నాటక కళాకారిణిగా, నృత్యకారిణిగా, స్వచ్ఛంద,కార్యకర్తగా తను నచ్చిన జీవితం సాగిస్తోంది.

కాజల్ (27). సామాజికంగా వివక్షను ఎదుర్కొంటున్న హిజ్రాల్లో కూడా విశేష ప్రతిభ దాగుందంటూ కర్ణాటకలో దక్షిణ కన్నడ జిల్లా రేవు నగరం మంగళూరులో కాజల్ అనే హిజ్రా నిరూపించారు. ఇప్పటికే వివిధ రంగాల్లో తన ప్రతిభను చాటుకున్న కాజల్ తాజాగా (రేడియో జాకీ) ఆర్జేగా మారింది. మంగళూరులోని 107.8 ఎఫ్ఎం రేడియోలో ఆమె నవంబరు 21 నుంచి ప్రసారం కానున్న 'శుభ మంగళ'కు ఆర్జేగా వ్యవహరిస్తున్నారు.

కర్ణాటకలోని మండ్య జిల్లాకు చెందిన కాజల్ నిజానికి ఒక అబ్బాయి. చిన్నతనంలోనే తనలో వస్తున్న తనలోని అసహజ మార్పులను గుర్తించి, కుటుంబంతో విభేదించి ఇంటా, బయటా అనేక అవమానాలను ఎదుర్కొన్నాడు. ఇక మండ్యంలో ఉండలేనని భావించి, ముంబై వెళ్లిపోయాడు. అక్కడే తనలాంటి వారితో కలిసి పనులు చేసుకుంటూ కొంతకాలం జీవనం సాగించాడు. తొమ్మిదేళ్లక్రితం ట్రాన్స్‌జెండర్‌గా మారిన కాజల్ ఉడుపి జిల్లా బ్రహ్మావరకు చేరుకొని మళ్లీ చదువులపై దృష్టి సారించింది. ఇంటర్ పూర్తి చేసిన కాజల్ డిగ్రీ చేయడానికి నిర్ణయించుకోగా అందుకు స్థానిక ఎంజీఎం కాలేజ్ ప్రొఫెసర్ మంజునాథ కామత్ సహకారం అందించారు. దూర విద్య విధానంలో డిగ్రీ పూర్తి చేసింది. నాటకాల్లో కూడా పాల్గొంటూ ఉండగా, ప్రముఖ దర్శకుడు రవిరాజ్ ఆమె ప్రతిభను గమనించి ప్రోత్సహించారు. అలా నాట్యం, నాటకం, బుల్లితెరపై తనదైన ప్రతిభను కాజల్ కనబరించింది.

**ఎం.ఎఫ్ రేడియో జాకీ అవకాశం**

విభిన్న రంగాల్లో ప్రతిభ కనబరుస్తున్న కాజల్‌కు రేడియో సారంగ్ అసిస్టెంట్ డైరెక్టర్ మెల్విన్ పింటోతో పరిచయం ఏర్పడింది. కాజల్‌లోని వాక్చాతుర్యాన్ని గమనించిన ఆయన మంగళూరు 107.8 రేడియో ఎఫ్ఎంలో కాజల్‌కు రేడియో జాకీ అవకాశం కల్పించారు.

**స్ఫూర్తి నివ్వాలని**

హిజ్రాలపై వివక్షత తొలగించాలని, కేవలం భిక్షాటనలకు, సెక్స్‌వర్కర్లుగా మిగిలి పోతున్న ఎంతో మందికి స్ఫూర్తినిచ్చి సమాజంలో మంచి స్థాయికి చేరుకునేలా స్ఫూర్తినివ్వడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారు.

# కాలమ్

## రిజర్వేషన్‌డే 1902, జులై 26

## కులాలే రిజర్వేషన్లకు మూలం

రిజర్వేషన్ ఆలోచన మహాత్మాపూలే గారిది

19-10-1882లో హంటర్ కమిషన్‌కు ఈ ప్రతిపాదనలు చేశాడు.

1902 జులై 26న మొదటిసారి 50శాతం రిజర్వేషన్లను అమలు చేసింది చత్రపతి సాహుమహరాజ్

రిజర్వేషన్ పాలసీ ఇంప్లీమెంట్‌తో డా॥ బి.ఆర్. అంబేద్కర్ 1950 జనవరి 26న మొదటి రాజ్యాంగ సవరణ ద్వారా బిసి.లకు 1951లో విద్యా, ఉద్యోగ రిజర్వేషన్లకు ప్రాణప్రతిష్ట చేశారు. అందులో పెరియార్ కృషి మరువలేనిది.

1848 నుంచి 1956 వరకు అనగా 108 సంవత్సరాల సంఘర్షణ పోరాటం ద్వారా అణగారిన వర్గాలకు రిజర్వేషన్ లభించింది.

ఎస్.సి, ఎస్.టి.,ఒబిసి,ఎం.బి.సి, మైనార్టీలు రిజర్వేషన్లు 50% కంటే తక్కువగా అనుభవిస్తున్నారు.

ఎస్.సి., ఎస్.టి రిజర్వేషన్లను బిసిలకు అజ్ఞానంతో వ్యతిరేఖిస్తారు.......

రిజర్వేషన్లను ఆధిపత్య వర్గాలు కుట్రతో వ్యతిరేకిస్తారు...

రిజర్వేషన్లలో రకాలు :

1.విద్యలో రిజర్వేషన్

2.ఉద్యోగ రిజర్వేషన్లు

3. రాజకీయాల్లో రిజర్వేషన్లు

విద్యారిజర్వేషన్లు : దేశంలో రాజ్యాంగం ఉన్నంత వరకు రిజర్వేషన్లు వుంటాయి. కులవ్యవస్థ వున్నంత వరకు రిజర్వేషన్లు వుంటాయి. మనుధర్మ వ్యవస్థ వున్నంత వరకు కులవ్యవస్థ వుంటుంది.

ఉద్యోగ రిజర్వేషన్లు : దీనికి కాల పరిమితి లేదు. మొదటి దాని మాదిరిగానే అన్‌లిమిటెడ్...

రాజకీయాల్లో రిజర్వేషన్ : రాజ్యాంగం ప్రకారం వీటికి 10 సంవత్సరాలు... కాలపరిమితి.

కాని పాలకవర్గం 10 సంవత్సరాలకు ఒకసారి ఎవరు అడగకున్న పొలిటికల్ రిజర్వేషన్లు పెంచకుంటూ పోతున్నారు.

పొలిటికల్ రిజర్వేషన్లను పెంచుతూ..

మేము రిజర్వేషన్లను ఇంకా పది సంవత్సరాలు పెంచామని ఎస్.సి,ఎస్.టి, బి.సి ప్రజలను మూర్ఖులను చేస్తున్నారు.

బాబాసాహేబ్ ద్వారా 10 సంవత్సరాల తర్వాత పొలిటికల్ రిజర్వేషన్లు తీసేయాలని రాజ్యాంగములో స్పష్టంగా పేర్కొన్నారు.

దీని ద్వారాఎస్.సి, ఎస్.టి,బి.సిలల్లో దళారులు, చెంచాలు, మోసగాళ్ళు ఎన్నికై వస్తారని వీరు సమాజాభివృద్ధికోసం కాకుండా

పాలకవర్గాలకు చెంచాగిరి చేస్తారని అంబేద్కర్ అప్పుడే తెలిపారు.

పాలకులు రిజర్వేషన్లను అమలు పరచకుండా 3 రకాల కుట్రపూరిత వ్యూహాలు అమలు చేస్తున్నారు..

1.రిజర్వేషన్లపై ఆయోమయానికి గురి చేయడం.

2.ప్రైవేటికరణ (ఎల్.పి.జి, ఎస్.ఈ.జెడ్)అమలు పరచడం

3.రిజర్వేషన్ ఇంప్లిమెంట్ ఆక్ట్(రిజర్వేషన్లు అమలు చేసే చట్టం) తేకపోడం.

రిజర్వేషన్ల పద్దతి వాటికి గీటురాయి ఏమిటనే విషయం ప్రజలకు తెలియదు...

రిజర్వేషన్లకు ఆధారం ఎకనామిక్ క్రైటీరియా అనీ ప్రజలలో అబద్ధపు ప్రచారం చేయిస్తారు పాలకవర్గం

కాని రిజర్వేషన్లకు ఆధారం ఈ దేశంలో కులమే అని అంబేద్కర్ స్పష్టం చేశారు.

రాజ్యాంగ సభ జరుగుతున్నపుడు ఈ అంశంపై ఏకంగా 16 గంటలు చర్చ జరిగింది. ఇందులో రిజర్వేషన్లకు ప్రాతిపదిక ఎకనామికల్ స్టేటస్ కాదు కేవలం కులం.కులం కులమే....నని రాజ్యాంగ సభలో తన వాదనలు వినిపించి అందరి అంగీకారానికి శాసనం చేశాడు.

మనుధర్మం మనుషలను కులాలగా విడగొట్టి కనీస మానవ హక్కులయకకు దూరం చేసి వెలివేసింది. కాబట్టి కులాల ప్రాతిపదికనే రిజర్వేషన్లు రాజ్యాంగంలో పొందుపర్చింది....

ఎందుకంటే

కులం : తొలగించలేం.

ఆర్థికం : తొలగించవచ్చు.

మనుషల దగ్గర డబ్బు ఈరోజు వుండవచ్చు రేపు ఉండకపోవచ్చు.

మనుషులు ఇవాల దనవంతులు రేపు బిచ్చగాళ్లు కావచ్చు..

కాబట్టి రిజర్వేషన్లకు ఆర్థిక ప్రామాణికం కాదు. కాబోదు. కానివ్వం.

కాని మనుధర్మంలో కులం శాశ్వతం , మతం మారినా కులం వెంటాడుతుంది. ఇది అధర్మం ఇది జాతి వివక్ష.

వివక్ష అనుభవిస్తున్న కులాలన్నింటికి వాటి వాటి తీవ్రతను బట్టి విద్యా. ఉద్యోగ అధికారంలో వారి వారి కులాల జనాభాలో దామాషా ప్రకారం వారి ప్రాతినిధ్యము కొరకు రిజర్వేషన్లు ఇవ్వాల్సిందేనని రాజ్యాంగంలో పొందుపరిచాడు.

రాజ్యాంగ ఆదేశములోని అడ్వకేట్ రిప్రజెన్‌టేషన్. ఎవరి కుల జనాభా ఎంతవుంటే విద్యా, ఉద్యోగ, ఉపాధి అధికారంలో అంత భాగస్వామ్యం. వుండాల్సిందే....

రండీ ఉధ్యమంలో భాగస్వాములు కండి!!


పూలే సాహు, అంబేద్కర్, పెరియార్‌లకు వారసులుగా నిలవండి..


# పడగవిప్పిన మతోన్మాదం

## శిధిలమవుతున్న ప్రాచీన కట్టడాలు

బాబ్రీ మసీదు అందమైన కట్టడం.. దానిలో అనేక ప్రత్యేకతలు ఉన్నాయి. అది పర్షియా, భారత ఆర్కిటెక్చర్‌ను సమ్మిళితం చేసి నిర్మించబడిన భవనం.. విద్యుత్, స్పీకర్, మైకులు వంటి ఆధునిక సౌకర్యాలు లేని రోజుల్లోనే దానిలో ఎంతమంది కూర్చున్నా ప్రతి ఒక్కరికీ ఇమామ్ ప్రసంగం వినిపించేలా కట్టారు. అందుకోసం ప్రత్యేకమైన ఇసుక, రాతి ఇటుకలు ఉపయోగించారు.బాబ్రీ మసీదులో పర్యావరణ హిత ప్రక్రియలో ఎత్తైన పైకప్పును, గుమ్మటాలను, 6 ఇనుప తడికలు గల భారీ కిటికీలను ఇముడ్చుకున్నది. ఈ పద్ధతి సహజమైన గాలి ప్రసరణని అదే విధంగా పగటి కాంతిని గదుల్లోకి వచ్చే విధంగా చూడటమే కాకుండా అంతర్గతంగా చల్లగా ఉంచుతుంది. ఈ భవనం ఆనాటి భవన నిపుణుల నిర్మాణ కౌశల్యానికి నిదర్శనం.

బాబ్రీమసీదు యొక్క ఆగ్నేయ భాగంలోని దీర్ఘచతురస్రాకారంలో 125 అడుగుల (40 మీటర్లు) లోతైన బావి ఉంది. ఆ నీరు చల్లగా, తీయగా ఉంటాయి. దానికి అనేక రోగాలను నయం చేసే శక్తి ఉందని హిందువులు, ముస్లింలు భావిస్తారు. ఇది ఒక లోతైన నీటిబుగ్గ, నీటిజలకు చాలా దిగువనుండి ఇది నీటిని పైకి తీసుకువస్తుంది. 11 అడుగుల (3 మీటర్లు) వ్యాసార్థంలో ఉన్న ఈ బావిలో నేల మీదనుంచి తొలి 30 అడుగుల (10 మీటర్లు) వరుకు ఇటుకలతో నిర్మించబడింది. ఇసుక పొట్టు, గులకరాళ్లతో కూడిన తటాకం నుంచి ఇది నీటిని తీసుకువస్తోంది. అందుకే ఈ బావిలోని నీళ్లు అసాధారణమైన చల్లదనంతో ఉంటున్నాయి. దీంతో ఈ నీటికి 'తీయటి' రుచి కలిగి ప్రసిద్ధికెక్కింది. ఈ బావిలోకి దిగాలంటే ముందుగా మూడడుగుల (1 మీటర్) వేదిక మీదికి ఎక్కాలి ఇక్కడ మడతపెట్టిన మందపాటి కొయ్య పలకలతో బావి కప్పబడి ఉంటుంది.





ఇక్కడి నీటిని పొడవాటి తాళ్లకు కట్టబడిన బక్కెట్ ద్వారా నీటిని తోడుకుంటారు. ఈ చల్లటి భూగర్భ జలానికి అతీతమైన శక్తులు ఉన్నాయని అయోధ్యలోని హిందువులు, ముస్లింల ప్రగాఢ విశ్వాసం, దీన్ని గురించి స్థానిక జానపద గీతాలు కూడా ఉన్నాయి.

**జైనుల కథనం**

1527కి ముందు ఈ పురాతన నగరం జైనమతం, బౌద్ధమతాలకు సంబంధించిన అయిదు అతిపెద్ద కేంద్రాలలో ఒకటిగా ఉండేది. జైనుల సామాజిక సంస్థ అయిన జైన్ సమతా వాహిని ప్రకారం, కూల్చివేయబడిన వివాదాస్పద కట్టడం వాస్తవానికి పురాతన జైన దేవాలయం యొక్క శిథిలాలమీద నిర్మించబడిందని,18వ శతాబ్దిలో జైన సన్యాసుల రాతలను మెహతా తేల్చి చెప్పారు. వీటి ప్రకారం అయోధ్య జైన తీర్థంకరులకు ఆనవాలంగా ఉండేది, వృషభదేవుడు,అజిత్‌నాధుడు, అభిమాన్‌దన్నత్, సుమతీనాథ్ మరియు అనంతనాథలంతా అక్కడే ఉండేవారు

**బ్రిటీష్ కథనం**

1526లో పానిపట్ విజయంతో బాబర్ హిందుస్థాన్‌లో కాలూనటమనే లబ్ధి పొందాక అతడు ఆగ్రా వరకు ముందుకెళ్ళాడు, ఓడిపోయిన ఆఫ్ఘాన్ లోడి వంశం ఇంకా కేంద్ర డోయాబ్, యూధ్‌లను, ప్రస్తుత సమైక్య ప్రాంతాల తూర్పు జిల్లాలను ఆక్రమించే ఉంది. 1527లో, బాబర్, ఇండియా మధ్య భాగం నుండి వచ్చి, కనౌజి దగ్గరిలోని దక్షిణ యూధ్లో తన ప్రత్యర్థులను ఓడించి, ఆ ప్రాంతం నుండి అయోధ్య వరకూ వెళ్ళాడు, అయోధ్యలో 1528లో రామజన్మభూమిగా ప్రఖ్యాతి గాంచిన ప్రదేశంలో అతడు ఒక మసీదును నిర్మించాడు.

– బోస్

## ముస్లింల వాదం

మీర్ బాఖీ 1528 లో మసీదును నిర్మించినప్పుడు హిందూ ఆలయం ఉనికి లేదా విధ్వంసానికి సంబంధించిన ఎలాంటి చారిత్రక నమోదు కూడా లేదు. 1949 డిసెంబరు 23న మసీదులో రాముడి విగ్రహాలను చట్టవిరుద్ధంగా ఉంచినప్పుడు, ఈ దుశ్చర్యను అడ్డుకోవలసిందిగా అప్పటి ముఖ్యమంత్రి జి.బి పంత్‌కి ప్రధానమంత్రి జవహర్‌లాల్ నెహ్రూ రాశారు. అయితే స్థానిక పాలనాధికారి, ఫైజాబాద్ డిప్యూటీ కమిషనర్ కెకె నాయర్, నెహ్రూ ఆందోళనలను తోసిపుచ్చారు. "విగ్రహాల స్థాపన చట్టవిరుద్ధ చర్య" అని అతడు అంగీకరించినప్పటికీ, "ఉద్యమం వెనుక ఉన్న అనుభూతుల లోతును ఎవరూ తోసిపుచ్చకూడద"ని ప్రకటిస్తూ నాయర్ వాటిని మసీదు నుంచి తొలగించడానికి తిరస్కరించారు.

## పురావస్తు శాఖ

"మసీదు అడుగు భాగంలో హిందూ ఆలయం ఉండే అవకాశాన్ని ఇవి తోసిపుచ్చుతున్నాయని విమర్శకులు ఎత్తిచూపారు. కాని, స్తంభాధారాల ప్రాతిపదికన నివేదిక మరోలా ప్రకటించిందని ఇది "ఉద్దేశపూర్వకంగా తప్పుడు చర్య" అని వీరంటున్నారు. ఇక్కడ ఏ స్తంభాలు కనుగొనబడలేదని, పురావస్తు శాస్త్రజ్ఞులు తేల్చి చెబుతున్నారు.

## నిప్పుతో ఆర్ఎస్ఎస్ చెలగాటం



రామమందిరం విషయంలో ఆర్ఎస్ఎస్ నిప్పుతో చెలగాట మాడుతోంది. బాబ్రీమసీదు-రామజన్మభూమి కేసులో ఒప్పందం కుదుర్చుకున్న సున్నీ వక్ఫ్‌బోర్డు సభ్యుడెవరో బయటపెట్టాలి. ఒప్పందం కింద బోర్డుకు చెల్లిస్తామంటున్న రూ.20 కోట్ల మొత్తం ఎక్కడిదో చెప్పాలి.

# రూపాయి నోటుకు నూరు వసంతాలు





**న్యూఢిల్లీ :** ఎంతో అపురూపంగా చూసుకున్న 'రూపాయి నోటు' కాయిన్లకు డిమాండు పెరగడంతో కనిపించకుండా పోయింది. ప్రభుత్వం ఈ మధ్యే మరోసారి దీన్ని చెలామణిలోకి తీసుకొచ్చింది. సరిగ్గా వందేళ్ల కిందట 1917,నవంబరు 30న తొలిసారి ఇంగ్లండ్‌లో ముద్రించిన రూపాయి నోటును భారత్‌లో చెలామణిలోకి తీసుకొచ్చారు. దీనిపై అప్పటి బ్రిటిష్ మోనార్క్ కింగ్ జార్జ్ 5 ఫోటోను ముద్రించేవారు. 1861 నుంచి భారత్ ప్రభుత్వం కరెన్సీ నోట్లను జారీ చేస్తున్నది. రూపాయి నోటు 1917లోనే వచ్చింది. అప్పటి వరకు ఉన్న రూపాయి నాణేలను తొలి ప్రపంచ యుద్ధంలో ఆయుధాల కోసమరి కరిగించడంతో ఇలా నోట్లను తీసుకొచ్చారు. అప్పట్లో ఈ రూపాయి విలువను 10.7 గ్రాముల వెండితో సమానంగా చూసేవారు. అంటే ప్రస్తుతం వెండి ధర చూసుకుంటే.. రూ.390 అన్నమాటా. దీని ప్రకారం ఈ వందేళ్లలో రూపాయి విలువ సుమారు 400 రెట్లు తగ్గిపోయిందన్న మాటా. వందేళ్ల తర్వాత కూడా రూపాయి నోటు ఇంకా చెలామణిలోనే ఉంది. శుభకార్యాలప్పుడు బహుమతిగా ఎంత మొత్తం పెట్టినా అందులో రూపాయి నోటును చేర్చడం భారత సంప్రదాయం. పండుగల సమయంలో వంద రూపాయి నోట్లను రూ.15 వేలకు కొన్న సందర్భాలూ ఉన్నాయని ఆన్‌లైన్ కరెన్సీనోట్స్, స్టాప్స్ మ్యూజియం మింటేజ్‌వరల్డ్. కామ్ సీఈవో సుశీల్ కుమార్ చెప్పారు. 1917లో రూపాయి నోటు విలువ రూ.390. అప్పట్లో రోజువారీ సగటు కూలీ రూ.1 నుంచి రూ.4గా ఉండేది. రూపాయి నోటును ప్రవేశపెట్టినప్పటి నుంచి ఆర్బీఐ 44 సార్లు మార్పులు చేసింది. 1985లో అప్పటి ఆర్బీఐ గవర్నర్ వెంకటరామన్ సంతకం చేసిన రూపాయి నోటును వేలం వేయగా రూ.2.75 లక్షలకు అమ్ముడుపోయింది.

# ఏజెన్సీలో చలిపులి

**చింతపల్లి :** ఆంధ్రా కాశ్మీర్‌గా పేర్కొందిన విశాఖజిల్లా లంబసింగి ప్రాంతంలో కనిష్ట ఉష్ణోగ్రతలు కొనసాగుతున్నాయి. నిన్నమొన్నటి వరకు అల్పపీడన ప్రభావంతో ఉష్ణోగ్రతలు డబల్ డిజిల్‌గానే కొనసాగాయి. గడచిన రెండురోజులుగా మన్యంలో దట్టంగా కమ్ముకుంటున్న పొగమంచు, పెరుగుతున్న చలి తీవ్రతతో రోజు రోజుకు ఉష్ణోగ్రతలు కనిష్టస్థాయికి పడిపోతున్నాయి. చింతపల్లిలో9 డిగ్రీలుగా నమోదైన ఉష్ణోగ్రత నాటికి మరింత దిగజారింది. 8 డిగ్రీల కనిష్ట ఉష్ణోగ్రత నమోదు కాగా, లంబసింగిలో ఆరు డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. రోజురోజుకు పడిపోతున్న ఉష్ణోగ్రతలు కమ్ముకుంటున్న మంచు, పెరుగుతున్న చలితో మన్యంవాసులు ఉక్కిరి బిక్కిరివుతున్నారు. సాయంత్రం 4 గంటలు దాటితే చలి తీవ్రత కారణంగా మన్యంవాసులు బయట తిరగలేని పరిస్థితి నెలకొంటోంది. ఉదయం 10 గంటలైనా సూర్యదర్శనం అయ్యేందుకు పొగమంచు అడ్డంకిగా తయారవుతోంది. దీంతో మన్యం వాపులు దైనందిన కార్యక్రమాలు చేసుకోవడానికి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

# మార్చి31 వరకు ఆధార్ గడువు

**న్యూఢిల్లీ :** ఢీల్లీ- కేంద్రం వివాదానికి సంబంధించి సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం విచారణను ముగించిన తర్వాతే పౌరులకు వేర్వేరు సేవల మంజూరుకు ఆధార్ అనుసంధానం తప్పనిసరిని సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్‌లు అన్నింటినీ విచారణ చేస్తామని దేశ అత్యున్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. ఇదిలాఉండగా వివిధ పథకాలతో ఆధార్ అనుసంధాన గడువును వచ్చే ఏడాది మార్చి 31కి పొడిగించేందుకు సిద్ధంగా ఉన్నట్లు ప్రధాన న్యాయమూర్తి దీపక్ మిశ్రా నేతృత్వంలోని బెంచ్‌కు కేంద్రం నివేదించింది. ఈ అంశంపై ఒక మధ్యంతర ఉత్తర్వును కేవలం రాజ్యాంగ ధర్మాసనం మాత్రమే ఇస్తుందని న్యాయమూర్తులు ఎ.ఎం ఖాన్‌విల్కర్, డి.వై. చంద్రచూడ్‌లతో కూడిన బెంచ్ పేర్కొంది. సంక్షేమ పథకాల కోసం ఆధార్ అనుసంధానాన్ని తప్పనిసరి చేస్తూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై తాత్కాలిక స్టే ఆదేశాలు ఇవ్వాలంటూ ఆధార్ పథకాన్ని పిటీషనర్లు సవాల్ చేశారు. అయితే ఢీల్లీ ఒక రాష్ట్రం కాదని లెఫ్టినెంట్ గవర్నర్ (ఎల్‌జీ) దాని పరిపాలకుడు అని ఢీల్లీ హైకోర్టు తీర్పును వ్యతిరేకిస్తూ ఢీల్లీ ప్రభుత్వం దాఖలు చేసిన పిటీషన్లను సుప్రీకోర్టు విచారిస్తోంది. ఆధార్ సంబంధిత విషయాల విచారణకు ఒక రాజ్యాంగ బెంచ్‌ను నియమిస్తామని అక్టోబర్ 30న సీజేఐ నేతృత్వంలోని బెంచ్ తెలిపింది. ఇక మొబైల్ నంబర్లతో ఆధార్ అనుసంధానాన్ని సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్‌ను నవంబరు 13న సుప్రీంకోర్టు తోసిపుచ్చుతూ, ఇప్పటికే ఇటువంటి పాటీషన్లు అనేకం పెండింగ్‌లో ఉన్నాయని తెలిపింది.100 కోట్లకుపైగా ఉన్న ప్రస్తుత భవిష్యత్తు మొబైల్ టెలిఫోన్ వినిమోగదారుల గుర్తింపు వివరాల పరిశీలనకు ఒక పటిష్ట యంత్రాగాన్ని న్యాయస్థానం ఫిబ్రవరి 6న కోరింది. ఇక బ్యాంకు ఖాతాలు, మొబైల్ నంబర్లకు ఆధార్ అనుసంధాన తుది గడువును వినియోగదారులకు స్పష్టంగా తెలియజేయాలని నవంబరు 3న ఆయా సంస్థలను ఆదేశించింది. ఈ నేపథ్యంలో బ్యాంకు ఖాతాలతో ఆధార్ అనుసంధానానికి డిసెంబరు 31 చివరి తేదీ కాగా, మొబైల్ నంబర్లకు మాత్రం 2018, ఫిబ్రవరి 6గా ఉంది.


# ఐఐటీ ప్లేస్‌మెంట్స్ : రూ.1.39 కోట్ల ఆఫర్

**హైదరాబాద్:** ఐఐటీ ప్లేస్‌మెంట్స్ మంచి ఊపుతో శనివారం ప్రారంభమయ్యాయి. టెక్ దిగ్గజం మైక్రోసాఫ్ట్ విద్యార్థులకు భారీ ప్యాకేజీని ఆఫర్ చేసింది. ఆఫ్‌షోర్ పొజిషన్లలో భాగంగా వార్షిక వేతనంగా రూ.1.39 కోట్ల వేతన ప్యాకేజీని మైక్రోసాఫ్ట్ ఐఐటీ విద్యార్థులకు ఆఫర్ చేసింది. ఐఐటీ రూర్కే, బొంబై, మద్రాస్, గౌహతి క్యాంపస్ విద్యార్థులకు మైక్రోసాఫ్ట్ ఈ ఆఫర్ ప్రకటించింది. రూర్కే నుంచి ముగ్గుర్ని, గౌహతికి రెండు ఆఫ్‌షోర్ ఆఫర్లు, ఎనిమిది మందికి దేశీయ ఆఫర్లను అందించింది. మరో టెక్ దిగ్గజం ఆపిల్ కూడా ఈ ఏడాది దేశీయ పొజిషన్ల కోసం ఐఐటీల్లో ప్లేస్‌మెంట్ డ్రైవ్ నిర్వహిస్తోంది. తొలిసారి ఈ కంపెనీ భారత్‌కు ప్లేస్‌మెంట్లకు వచ్చింది. ప్లేస్‌మెంట్ ఆఫీసర్ల సమాచారం మేరకు ఈ టెక్నాలజీ దిగ్గజం ఏడాదికి రూ.15 లక్షల ప్యాకేజీని ఆఫర్ చేసినట్టు తెలిసింది. మద్రాసు, గౌహతి క్యాంపస్‌లలో ఇది ప్లేస్‌మెంట్లను చేపట్టిందని వెల్లడైంది. వాల్‌స్ట్రీట్ సూచీ నాస్‌డాక్ కూడా తొలిసారి మద్రాసు క్యాంపస్‌లో నియామకాలను చేపట్టింది. గతేడాదితో పోలిస్తే ఈ ఏడాది ఆఫర్లు, వేతన ప్యాకేజీలు స్వల్పంగా పెరిగినట్టు ప్లేస్‌మెంట్ అధికారులు పేర్కొన్నారు. బ్యాంకింగ్ సంస్థ బ్లాక్‌స్టోన్ దేశీయ పొజిషన్ల కోసం అ?త్యధిక మొత్తంలో రూ.35 లక్షల వరకు ప్యాకేజీని ఆఫర్ చేసింది. దేశీయ పొజిషన్లకు అత్యధిక ప్యాకేజీలు రూ.35 లక్షల నుంచి రూ.45 లక్షల వరకున్నాయి. డే1లోనే పెద్ద మొత్తంలో ఆఫర్ల వెల్లువ కొనసాగిందని, వచ్చే సెషన్స్‌లో కూడా ఇదే రకమైన స్పందన ఉంటుందని ఆశిస్తున్నామని ఐఐటీ మద్రాసు ప్లేస్‌మెంట్ ట్రైనింగ్, అడ్వయిజరీ మను శాంతనమ్ తెలిపారు. తొలి స్లాటు ముగిసే లోపు 99 విద్యార్థులు ప్లేస్ అయినట్టు పేర్కొన్నారు.

# మహోన్నత మానవతావాది డాక్టర్ అంబేద్కర్



భారతదేశ ప్రజలమైన మేము
భారతదేశమును సర్వసత్తాక,
సార్వభౌమ్య, సామ్యవాద లౌకిక
ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యముగా
నెలకొల్పుటకు, పౌరులందరికి సామాజిక,
ఆర్థిక, రాజకీయ న్యాయాన్ని
భావము, భావప్రకటన, విశ్వాసము,
ధర్మము, ఆరాధనలతో కూడిన
స్వేచ్ఛ స్వాతంత్ర్యాలను,
అంతస్తులోను, అవకాశములోను
సమానత్వమును చేకూర్చుటకు,
అందరిలో వ్యక్తి గౌరవాన్ని
దేశ సమగ్రతను, తప్పక తీసుకొచ్చే
సౌభ్రాతృత్వం పెంపొందించుటకు
సత్యనిష్టాపూర్వకముగా తీర్మానించుకుని
1949వ సంవత్సరం నవంబరు 26 వ
తేదీన రాజ్యాంగ పరిషత్‌లో
ఆమోదింపబడి చట్టబద్ధం చేసుకొని
మాకు మేము సమర్పించుకుంటున్నాము



**చరాచర సృష్టిలో మనిషి అత్యంత మేధావి, పక్షిలా ఎగరలేడు, చేపలా ఈదలేడు, సింహంలా కలబడలేడు, ఏనుగులా బలవంతుడు కాదు. అయినప్పటికీ ఈ భూమిమీద అన్నింటిమీద అధికారం చేయగలుగుతున్నాడు. అయితే ఇలాంటి ఉత్కృష్టమైన మనిషి కులాలు, మతాలు సృష్టించుకొని సాటి మనిషి శ్రమశక్తిని దోచుకుని అవమానిస్తూ, పశువుకన్నా హీనంగా చూడటం, మానవత్వాన్ని మంటగలపడం అత్యంత హేయం.**

అలాంటి బానిస బ్రతుకులో పుట్టి తరతరాలుగా ఆధిపత్యం చెలాయిస్తున్నవారిపై తిరుగుబాటు జెండాను ఎగురవేసి యుగయుగాలుగా కులం పేరుతో అణదొక్కబడిన వారికి అండగా, ఆలంబనగా నిలిచిన మహోన్నతుడు బాబా సాహెబ్ అంబేద్కర్. ధర్మశాస్త్రపండితుడు, భారత రాజ్యాంగ నిర్మాత, రాజకీయ నాయకుడు, స్వతంత్ర భారత తొలి న్యాయ శాఖా మంత్రి, స్వాతంత్ర్యోద్యమ దళిత నాయకుడు, వృత్తిరీత్యా న్యాయవాది, బౌద్ధుడు, తత్వశాస్త్రవేత్త, పూర్వ, సమకాలీన, భవిష్య సమాజాలను అర్థం చేసుకున్న అపర మేధావి. చరిత్రకారుడు, ప్రసంగీకుడు, రచయిత, అర్థశాస్త్రవేత్త, పండితుడు, సంపాదకుడు, విప్లవ కారుడు, బౌద్ధ ధర్మ పునరుద్ధరణకర్త. బాల్యంలోనే అడుగడుగునా బాధలకు, అవమానాలకు గురై, బీదరికాన్ని ఎదుర్కొంటూ స్వయంకృషితో, స్వీయప్రతిభతో దేశంలోనే అపరమేధావిగా గుర్తించబడినవాడు అంబేద్కర్.

భీంరావ్ రాంజీ అంబేద్కర్ 1891 సంవత్సరం ఏప్రిల్ 14 నాడు అప్పటి మహారాష్ట్ర ఇప్పటి మధ్యప్రదేశ్‌లో బ్రిటీషు సైనిక స్థావరమైన మహోం అనే గ్రామంలో మహర్ కులానికి చెందిన రాంజీ మలోజీ సాక్పాల్,భీమాబాయ్ దంపతుల 14 వ (చివరి) సంతానంగా జన్మించాడు. తండ్రి బ్రిటీష్ సైన్యంలో పనిచేశాడు. భీమ్‌రావ్‌ను తండ్రి చాలా క్రమశిక్షణతో పెంచాడు. బాల్యంలో భీమ్‌రావ్ ప్రతిదినం రామాయణ, భారత, తుకారం, మోరోపంత్‌ల భజన గీతాలు గానం చేసేవారు. చిన్నతనం నుంచి ఆయన ఎదుర్కొన్న అమానవీయ అనుభవాలే ఆయనను రాటుతేల్చి, సమసమాజ నిర్మాణానికి కృషి చేసేవిధంగా రూపొందించింది.

బరోడా మహారాజు శాయాజీరావ్ గైక్వాడ్ ఇచ్చిన 25 రూపాయల విద్యార్థి వేతనంతో 1912లో బి.ఏ. పరీక్షల్లో నెగ్గాడు. పట్టభద్రుడైన వెంటనే బరోడా సంస్థానంలో ఉద్యోగం లభించింది. కాని పై చదువులు చదవాలన్న పట్టుదలవల్ల ఉద్యోగంలో చేరలేదు. విదేశంలో చదువు పూర్తి చేసిన తరువాత బరోడా సంస్థానంలో పదేళ్లు పనిచేసే షరతుపై 1913లో రాజాగారి ఆర్థిక సహాయం అందుకొని కొలంబియా విశ్వ విద్యాలయం చేరాడు. 1915లో ఎం.ఏ. 1916లో పి.హెచ్.డి. డిగ్రీలను సంపాదించాడు. ఆనాటి సిద్ధాంత వ్యాసమే పదేళ్ల తర్వాత "ది ఎవల్యూషన్ ఆఫ్ ప్రొవిన్షియల్ ఫైనాన్సస్ ఇన్ ఇండియా" అను పేరుతో ప్రచురించబడింది. 1917లో డాక్టర్ అంబేద్కర్‌గా స్వదేశం వచ్చాడు. అప్పటికాతని వయస్సు 27 ఏళ్లు. అస్పృశ్యుడొకడు అంతగొప్ప పేరు సంపాదించుకోవటం ఆనాటి అగ్రవర్ణాలవారికి ఆశ్చర్యం కల్గించింది.

మహారాజాగారి మిలిటరీ కార్యదర్శిగా భాద్యతలు స్వీకరించారు. కాని ఆఫీసులో నౌకర్లు కాగితాలు ఆయన బల్లపై ఎత్తివేసేవారు! కొల్హాపూర్ మహారాజు సాహూ మహారాజ్ అస్పృశ్యతా నివారణకెంతో కృషి చేశారు. మహారాజా సహాయంతో అంబేద్కర్ 'మూక నాయక్' అనే పక్షపత్రిక సంపాదకత్వం వహించాడు. 32 సంవత్సరాల వయసులో డా.అంబేద్కర్, బార్-అట్-లా, కొలంబియా విశ్వవిద్యాలయం నుండి పి.హెచ్.డి. లండన్ విశ్వవిద్యాలయం నుండి డి.ఎస్.సి పట్టాలను పొందాడు. కాని ఆఫీసు జవానులు కూడా ఈయనను అస్పృశ్యుడుగా చూస్తూ, అడుగడుగునా అవమానాలకు గురిచేశారు

1927 డిసెంబర్ 25న వర్ణవ్యవస్థను ఏర్పరిచిన 'మనుస్మృతి'ని అంబేద్కర్ బహిరంగంగా దహనం చేయడం ఆనాటి సమాజంలో సంచలనం కల్గించింది. అంటరానితనం కొనసాగరాదని అంబేద్కర్ ఆశిస్తే, వర్ణవ్యవస్థ భారత సమాజము లోని ప్రత్యేక లక్షణమని, ఎవరి కుల వృత్తిని వారు అనుసరించడం వల్ల ఎటువంటి పోటీలేని ఆర్థిక వ్యవస్థ భారత సమాజంలో ఉందని గాంధీ సమర్థించాడు. అంబేద్కర్ ఈ విషయములో గాంధీతో విభేదించాడు. అంటరాని కులాలు ఆర్థికంగా బలపడనిదే, రాజకీయాధి కారము పొందనిదే వారి సమస్యకు సమగ్రమైన పరిష్కారము దొరకదని అంబేద్కర్ విశ్వసించారు.

## మనుస్మృతి దహనం - రాజ్యాంగ రచన

దళిత సమస్య పరిష్కారానికి ఆలిండియా డిప్రెస్డ్ క్లాస్ కాంగ్రెస్, ఆలిండియా షెడ్యూల్ కాస్ట్ ఫెడరేషన్ వంటి అనేక రాజకీయ పార్టీలను ఏర్పాటు చేసి దేశవ్యాప్తముగా దళితులను సమీకరించారు. రాజ్యాంగ పరిషత్తు సభ్యుడుగ అంబేద్కర్ విశేష శ్రమతో రాజ్యాంగం రచించటం ఆయన జీవితంలో ప్రముఖమైన ఘట్టం. 'రాజ్యాంగ రచనా సంఘంలో నియమింపబడిన ఏడుగురిలో ఒకరు రాజీనామా చేశారు, మరొకరు మరణించారు, వేరొకరు అమెరికాలో ఉండి పోగా, ఇంకొకరు రాష్ట్ర రాజకీయాలలో నిమగ్నులయ్యారు. ఉన్న ఒక్కరిద్దరు ఢిల్లీకి దూరంగా ఉన్నారు. అందువల్ల భారత రాజ్యాంగ రచనా భారమంతా డా.అంబేద్కర్ మోయవలసి వచ్చింది. అయినప్పటికీ రాజ్యాంగ రచన అత్యంత ప్రామాణికంగా వుంటుం దనటంలో ఏలాంటి సందేహం లేదని అప్పటి కేంద్రమంత్రి టి.టి కృష్ణమాచారి రాజ్యాంగ పరిషత్తులో ప్రశంసించారు. మహిళా, కార్మికులు, కర్షకులు, ఆదీవాసీ, వెనుకబడిన వర్గాలకు, దళితులు, గిరిజనులకు ఆయన రాజ్యాంగం ద్వారా హక్కులు కల్పించారు. భారత పౌరులుగా ఈరోజు స్వేచ్ఛాస్వాతంత్ర్యాలతో జీవిస్తున్న ప్రతిఒక్కరూ ఆయన రుణపడి ఉన్నారు. అయినా ఆయనను దళితవర్గానికి చెందినవారుగా, దళిత మేధావిగా తక్కువగా చూడటం అవివేకానికి , అహంకారానికి దర్పణం. 70 ఏళ్ల స్వతంత్ర్య భారతదేశంలో ఇంకా అంటరానితనం, అసమానత్వం ప్రబలడం రాజకీయనేతల కుతంత్రాలకు నిదర్శనం.

డాక్టర్ అంబేద్కర్ ప్రపంచ మొదటి ఇద్దరు మేధావులలో ఒకరని ప్రసిద్ధ రచయిత బెవెర్లి నికొలస్ ప్రశంసించాడు. మహామేధావిగా, సంఘసంస్కర్తగా, న్యాయశాస్త్రవేత్తగా, కీర్తిగాంచిన డాక్టర్ భీమారావ్ అంబేద్కర్ 1956 డిసెంబర్ 6 న కన్ను మూశాడు. భారత రాజ్యాంగ శిల్పిగా, ప్రజాస్వామ్య పరిరక్షకునిగా, సంఘసంస్కర్తగా, మహామేధావిగా విఖ్యాతుడైన డాక్టర్ భీమ్‌రావ్ అంబేద్కర్ స్మృతికి రాజధాని వార్తలు ఘన నివాళి.

**హిందూవుల నాయకుడు గాంధీ ఎక్కడికి వెళ్లిన కోటీశ్వరులు, లాక్షాధికారులు విరాళాలు సేకరించి ఇస్తారు.... మహ్మద్దియుల నాయకుడు జిన్నా ఎక్కడికి వెళ్లినా ధనారాశులు కుమ్మరిస్తారు.. నేను ఎక్కడికి వెళ్లినా తినడానికి తిండి, కట్టుకోవడానికి బట్ట నిలువ నీడ లేని ప్రజలు నేను వారి కష్టాలు పరిష్కరిస్తానని నా కోసం ఎదురు చూస్తుంటారు...**

**దు:ఖంతో బాబా సాహెబ్**

**(23.09.1944 నెల్లూరు వచ్చిన సందర్భంలో)**

\- ఖాన్

## 1956 మార్చి18న ఆగ్రా పట్టణంలో అంబేద్కర్ నీ గురించి కంటతడి పెట్టిన విషయం తెలుసా?

గౌతమ బుద్ధుడు, మహాత్మా పూలే మొదలెట్టిన పని
పరిమాప్తం కాలేదు!
శ్రీ కృష్ణుడు ఆవలి పక్షాన నిలబడి నాలుగు వర్ణాలు నేనే
సృష్టించనాని చెప్పి, మన మెడల్లలో మొదళ్ళు పీకేసి,
శూద్రులని ముద్రవేశాడు.
నేనేమో మిమ్ములను రాజులను చేయాలనుకుంటున్నాను!
మీరేమో! లాభసాటి నౌకర్లా మిగిలి పోవాలనుకుంటున్నారు.!!
నేనేమో మిమ్ములను రత్నాలుగా చూడలనుకుంటున్నాను!
మీరేమో! మట్టి పెళ్లలుగా మిగిలి పోవాలనుకుంటున్నారు!!
నేనేమో మీరు (సంఘటిత) శక్తిగా
ఎదుగాలనుకుంటున్నాను!
మీరేమో! వ్యక్తిగా ఎదుగాలనుకుంటున్నారు!!
నేనేమో రాజ్యాంగమనే ఆయుధంతో గౌతమ బుద్ధ, మహాత్మా
పూలే మొదలు పెట్టిన యద్ధం గెలవాలనుకుంటున్నాను!
నేనేమో రాజ్యాంగమనే ఆయుధంతో గౌతమ బుద్ధ, మహాత్మా
పూలే మొదలు పెట్టిన యద్ధం గెలవాలనుకుంటున్నాను!
మీరేమో! రిజర్వేషన్ పలాలు అనుభవిస్తూ!
నిద్దర పోవాలనుకుంటున్నారు!!
నేనేమో మన పూర్వికుల చరిత్ర చదివి, ఆచరించి! పీడిత,
తాడితుల తరువున నిలబడాలనుకుంటున్నాను!
మీరేమో ! ఆ మన పూర్వీకుల చరితే చదువ
కూడదనుకుంటున్నారు!!
నేనేమో మిమ్మల్ని వెట్టిచాకిరీ, బానిసత్వం, కులం, మతం,
దోపిడి, దౌర్జన్యం, మొదలగు సంకెళ్ళ నుండి విముక్తి
చేయాలనుకుంటున్నాను!
మీరేమో! సంకెళ్ళతో మనపై దాడి చేసే మనువాదుల
సహవాసంలో స్వర్గం దొరుకుంతుందేమోనని కలలు
కంటున్నారు!!
నేనేమో ముందు చూపుతో ముప్పు ఉందని జాగ్రత్త
చెబుతున్నాను!!
మీరేమో! ముందు చూపులేకుండా, రాబోయే పెను ముప్పు
కానకుండా కళ్ళు మూసుకుంటున్నారు!!
స్పృహ లేని ఉద్యోగస్తులు, స్ఫూర్తి లేని రాజకీయ
నాయకులు, సంఘటితం కాని సంస్కర్తలారా .. మీకోసమే
ఈ నా కన్నీళ్లు.
నదినాదాల్లోని నీరు కొండల్నికరిగిస్తూ ముందుకు
సాగుతుంది.
నా కనీళ్లు మీ హృదయాలను ఎదో ఒక రోజు
కరిగించవా?.. మీరు కార్యోన్ముఖులు కారా?

**అను చిన్న ఆశతో ..**
**మీ అంబేద్కర్**

## మీకంటే బిచ్చగాళ్లు ఉండరు: అంబేద్కర్

ఒక రోజు బాబాసాహెబ్ అంబేద్కర్ గారు పార్లమెంటు నుంచి బయటకు వస్తున్నారు. అప్పుడు ఎస్.పి కృపాలాని ఎదురై ఇలా అన్నారు.

**కృపాలాని :** అంబేద్కర్ మీరు ఈ రోజు చాలా సంతోషంగా కనిపిస్తున్నారు. ఏమిటి విషయం ?

**అంబేద్కర్ :** మొదట్లో రాణుల కడుపు నుండి రాజులు పుట్టేవారు. నేను ఇప్పుడు రాణి కడుపులో నుండి కాకుండా ప్రజల ఓట్లతో ఓట్ల పెట్టె నుండి రాజు పుట్టే ఏర్పాటు చేశాను. అందుకే సంతోషంగా ఉన్నాను.

**కృపాలాని :** ఐతే మీ సంతోషం ఎక్కువ రోజులు ఉండదు. ఎందుకంటే నీ ప్రజలు పేదలు, నిస్సహాయులు, అడుక్కునేవాళ్లు, అమ్ముడు పోయేవాళ్లు, మేము వారి ఓట్లను కొని మా ప్రభుత్వాలను ఏర్పాటు చేస్తాం. నీవు ఏమి చేయలేవు.

**అంబేద్కర్ :** నా ప్రజలు పేదలే, నిస్సహాయులే, అడుక్కునే వారే కావచ్చు. మీరు వారు ఓట్లను కొని ప్రభుత్వాలను ఏర్పాటు చేయవచ్చు. కానీ, ఏ రోజు అయితే నా ప్రజలు తమ **ఓటు విలువను సరిగ్గా గుర్తిస్తారో అప్పుడు మీ కంటే పెద్ద బిచ్చగాళ్లు ఎవరు ఉండరు. గుర్తుంచుకోండి!**

## రక్తాక్షరాలు

**" నా నెత్తుటిని" అక్షరాలుగామార్చి మీకందించాను, బ్రాహ్మణియా దోపిడి వర్గ శాస్త్రానికి విరుగుడుగా పీడిత వర్గ విముక్తి తత్వశాస్త్రాన్ని రూపొందించాను, మీలో ఎంతమంది నా రచనలు చదివారు? అధ్యయనం చేశారు? అర్థం చేసుకున్నారు? ఎన్ని శిక్షణతరగతులు, సెమినార్లుపెట్టారు? చర్చించారు. ఎన్ని సభలు, సమావేశాలు, నిర్వహించారు? నాకోసం కాదు మీ విముక్తి జరగాలంటే అది తప్పనిసరి.**

\- డా, బి.ఆర్. అంబేద్కర్



# పేరుకే మహిళా ప్రాధాన్యం


(మొదటిపేజీ తరువాయి)


భక్తిభావాలు ప్రదర్శించారు. ప్రధాని నరేంద్రమోడీ ఆమెకు సూరత్‌లో సదేలీ హస్తకళతో రూపొందించిన చెక్కపెట్టెను బహుమతిగా ఇచ్చారు.దీనిపై చెక్కిన డిజైను ఆమెను ఆకర్షించే ఉంటుంది. అలాగే హోటల్ సిబ్బంది కూడా ఆమెకు బహుమతులు అందచేశారు. ఆమె ఒకే దుకాణంలో రూ.25 లక్షల ఖరీదు చేసే ముత్యాలను కొన్నారని దీంతో ఆ దుకాణం యజమాని ఖుషీ అయ్యారని తెలుస్తోంది. కేసీఆర్‌కూడా ఆమెకు అత్యంత ఖరీదైన బహుమతులే ఇచ్చారు.

పలక్‌నూమా ప్యాలెస్ అందాలకు, నిర్మాణ కౌశలతకు ఆమె ముగ్దులయ్యారు. విందుకు ముందు ఏర్పాటు చేసిన సంప్రదాయక నృత్యాలు భారతీయతను ప్రతిభింబించేలా రూపొందించిన కార్యక్రమం ఆమెను ఎంతగానో ఆకర్షించింది. ఈ తరహా నృత్యమే గ్లోబల్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ ముందుకూడా జరిగింది. 200 రకాల ఆహారపదార్థాలతో ఆమెకు ఆతిథ్యం ఇచ్చారు. రెండోరోజు గోల్కొండకోట కూడా ఆమెను అంతే ఆకట్టుకుంది. చప్పట్లుకొడితే మార్మోగటం వంటి భవన నిర్మాణ కుశలత ఆమెకు సంభ్రమాశ్చర్యాలకు గురిచేసింది. మా దేశంలో ఇలాంటి భవనాలు లేవు. అమెరికా అధ్యక్షుడి కుమార్తె ఇవాంక ట్రంప్ గోల్కొండకోట సందర్శనానికి వెళ్లి అక్కడ చప్పట్లు కొడితే మారుమ్రోగుతుంటే సంభ్రమాశ్చర్యాలతో మునిగిపోయింది. అలాంటి ప్రత్యేకతలే ఎన్నో ఉన్న బాబ్రీమసీదును పర్యాటకరంగంలో భాగంగా అభివృద్ధి చేయాల్సింది పోయి ప్రభుత్వాలు ఒంటెద్దు పోకడతో వివక్షను ప్రదర్శించడం సరికాదు. మన దేశసంపదను, ఔన్నత్యాన్ని మూర్ఖత్వంతో మనమే నాశనం చేసుకోవడం అత్యంత విచారకరం. ఇవాంక భద్రతకోసం చివరి నిజాం నవాబు మీర్ ఉస్మాన్ ఆలీఖాన్ మనుమడు నవాజ్ నసఫ్ ఆలీఖాన్‌ను సంప్రదించిన అత్యున్నత నీతి అయోగ్ అధికారులు ఆయనను ఈ విందుకు ఆహ్వానించకపోవడం వెనుక కుట్ర ఉందని రాజకుటింబీకులు వాపోతున్నారు. వీటిని పరిరక్షించుకునే భాద్యత మీదే అని చెప్పడం ద్వారా అయినా మత,కుల విద్వేషాలతో చార్మినార్ వంటి అత్యున్నత భవనాలకు కూడా భద్రత కల్పిస్తారని ప్రజలు కోరుకుంటున్నారు. నిజానికి ఆమెకు ఈ తరహా ప్రాధాన్యత ఆమెకు దేశంలో దక్కలేదని ఇవాంకానే స్వయంగా తెలిపారు. విదేశీ అతిథులను గౌరవించాల్సిందే అయితే అది అతిగా కొనసాగరాదు. ఇవాంక పర్యటనలో మాత్రం ఎల్లలు దాటిన అతి ప్రదర్శించారు.

### ప్రయోజనం చేకూరినట్టేనా ?

తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ ఫిబ్రవరి 12, 2018 న ఆయన తన బృందంతో హార్వర్డ్ యూనివర్సిటీ లో సందర్శనకు వెళ్లనున్నారని, ఇందులో భాగంగా ఇవాంక ట్రంప్‌తో భేటీ అవుతారని తెలంగాణ ప్రభుత్వం తెలిపింది. యూఎస్ వచ్చినప్పుడు తనను కలవాలని కేటీఆర్‌ను ఇవాంక ఆహ్వానించారనికూడా చెబుతున్నారు. కాగా హైదరాబాద్‌లో త్వరలో ట్రంప్ టవర్స్ నిర్మాణాలు ఉంటాయని వ్యాపార వర్గాలు తెలుపుతున్నాయి. జీఇఎస్‌లో 300 మంది వెంచర్ కాపిటలిస్ట్ లు పాల్గొన్నారని, వారంతా హైదరాబాద్ తో పాటు ఇక్కడ కంపెనీల పట్ల విశ్వాసం వ్యక్తం చేస్తున్నారని చెప్పారు. దీంతో భవిష్యత్తులో భారీ ఎత్తున పెట్టుబడులకు అవకాశాలు ఉన్నాయంటున్నారు. అయితే అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ లేదా ఆయన కుమార్తె ఇవాంక ట్రంప్‌లు వారి దేశ ఆర్థిక ప్రయోజనాలు, అమెరికన్ల ఉద్యోగ భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్న విషయం తెలిసిందే. దీనిలో భాగంగా





ఇప్పటికే మన ఐటీ శాఖలు దాదాపు లక్షమంది ఉద్యోగులను తీసివేయవలసి వచ్చిందని గుర్తుంచుకోవాలి. ట్రంప్ వారి ప్రజలకు ఉద్యోగభద్రత కల్పించడానికి కృషి చేస్తున్న నేపథ్యంలో మన రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు కూడా నిరుద్యోగ సమస్యను పరిష్కరించేందుకు ముందుకు రావాలి. నిజానికి ఈ కార్యక్రమం కార్పొరేట్ వర్గాలకు మేలు చేసేదే కాని , మధ్య దిగువమధ్య తరగతుల మహిళలకు ఏమాత్రం ఉపయోగం ఉండదు.

ఆర్థిక సంక్షోభాల ఫలితంగా ఉన్న కొద్దిపాటి ఉపాధి పోవడం, నిరుద్యోగం పెరగడమన్నది ప్రపంచవ్యాప్తంగా చోటు చేసుకుంటున్న పరిణామం. ఫలితంగా ప్రజల కొనుగోలు శక్తి గణనీయంగా పడిపోతోంది. మార్కెట్ మాయాజాలంతో వినియోగదారీ తత్వాన్ని పెంచడానికి ఎంతగా ప్రయత్నించినా పెద్దగా ఫలితం కనపడటం లేదన్నది అనేక సర్వేల నిర్ధారణ! కొనడానికి ప్రజల వద్ద డబ్బులు లేకపోతే పారిశ్రామిక వేత్తలుగా ఎందరు ఉంటే ఏం, ఏవరు ఉంటే ఏం? మహిళాభివృద్ధితో పాటు, సమాజాభివృద్ధిపై ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్నా క్షేత్రస్థాయిలో నెలకొన్న ఈ దారుణ పరిస్థితులను తొలగించాలి. ఇది జరగాలంటే ప్రభుత్వాల విధానాలు మారాలి. కార్పొరేట్ల ప్రయోజనాలకు పెద్దపీట వేసే పాలకవర్గాలు అధికారంలో కొనసాగినంత కాలం విధానాల్లో మార్పు అసాధ్యం. అమెరికా నుంచి లక్షల కోట్లు పెట్టుబడులు తరలి వస్తాయని భ్రమ పడుతూ వందల కోట్లు తగలెయ్యడం అనవసరం.

\- షేక్. ఇమ్రాన్

Printed & Published by Shri Pattan Hussain Khan, on behalf of M/s Vastitude Media Pvt. Ltd., and Printed at M/s Jagati Publications Ltd., Sakshi Press, Survey No. 766/2, Ankireddy Palem Village, Guntur Rural, 522005, Guntur Distt. A.P. and Published at 6-45/1, Rayapudi, Thullur Mandal, Guntur Distt, Andhra Pradesh-522237. Editor Shri Pattan Hussain Khan. RNI NO: APTEL/2015/66622, Postal Regd No: GTR/84/2016-18, Cell 9440662699, Email : info@rajadhanivartalu.com